సమాజహితం

WWW.SAMAJAHITHAM.COM | PRGI : T/TG/2026/0819/5664/1384

సంపుటి: 01 సంచిక: 09 | సమాజహితం - తెలుగు దినపత్రిక | ఎడిటర్: హరీష్ ఆచార్య | శనివారం 14-11-2026 | పేజీలు: 06 | వెల: రూ.2.00





2వ పేజీలో...

తెలుగు ప్రజలతో 'ఇందిరమ్మ' అనుబంధాన్ని గుర్తుచేసుకున్న

సోనియా గాంధీ

- కొత్తగా విడుదలైన తన జ్ఞాపకాల పుస్తకంలో కీలక విషయాలు వెల్లడించిన సోనియా
- తెలుగు ప్రజలు తనను రాజీవ్ గాంధీ భార్యగా కాక, ఇందిరమ్మ కోడలిగానే చూశారని వెల్లడి
- 2004లో ఉమ్మడి ఏపీలో జరిపిన యాత్ర నాటి అనుభవాలను పంచుకున్న సోనియా
- లంబాడీ మహిళలు తనను ఇందిరమ్మ కోడలిగా ఆదరించిన సంఘటనను గుర్తుచేసుకున్న వైనం
- నీలం సంజీవరెడ్డి, వీవీ గిరి ప్రస్తావనతో పాటు పలు రాజకీయ ఘట్టాల వెల్లడి

హైదరాబాద్‌లో 3 కారిడార్లలో..

పీఆర్‌టీఎస్

ఐటీ ఉద్యోగులకు వరంలా మారనున్న ర్యాపిడ్ ట్రాన్సిట్ సేవలు

రేవంత్ రెడ్డి ఆమోదం..






హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో నానాటికీ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను తగ్గించడం కోసం రేవంత్ రెడ్డి సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. మూడు ప్రధాన మార్గాల్లో పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్‌ను అందుబాటులోకి తేవడానికి ఆమోదం తెలిపింది. డిసెంబర్‌లోగా పనులు ప్రారంభించి.. 2027 చివరి నాటికి పీఆర్‌టీఎస్ సేవలు అందుబాటులోకి తేవాలని సీఎం రేవంత రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందులో కేపీహెచ్‌బీ నుంచి బయోడైవర్సిటీ మెట్రో స్టేషన్ (ప్రతిపాదిత) వరకు ఏర్పాటు చేయబోయే మార్గం కీలకం కానుంది.
హైదరాబాద్ నగరంలోని ఐటీ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు (కేపీహెచ్‌బీ) మెట్రో స్టేషన్ నుంచి త్వరలో రానున్న బయోడైవర్సిటీ మెట్రోస్టేషన్ వరకు పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (పీఆర్‌టీఎస్) ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు.

2వ పేజీలో...

హైదరాబాద్‌కు బిల్ గేట్స్‌ను నేనే రప్పించా..

ఆనాడే ఐటీపై ఫోకస్ పెట్టా



సీనియర్ జర్నలిస్ట్ పాల్కీ శర్మ చేపట్టిన ఫైర్ సైడ్ చాట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2వ పేజీలో...

అమరావతి/విశాఖపట్టణం, నవంబర్ 13: సీఐఐ భాగస్వామ్య సదస్సు రెండో రోజున సీనియర్ జర్నలిస్ట్ పాల్కీ శర్మ చేపట్టిన ఫైర్ సైడ్ చాట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర సీఎంగా ఉన్నప్పుడు చేపట్టిన సంస్కరణలను సీఎం వివరించారు. భవిష్యత్ ఐటీకి ఉంటుందని ఆనాడే అంచనా వేసి ఆ రంగానికి ప్రాధాన్యం ఇచ్చానని తెలిపారు. హైదరాబాద్‌లో కార్యకలాపాలు నిర్వహించేలా మైక్రో సాఫ్ట్ సంస్థ స్థాపకులు బిల్ గేట్స్‌ను తాను ఒప్పించిన విధానాన్ని చెప్పుకొచ్చారు.



ఏపీ రాజధానిలో ఒబెరాయ్

ఫైవ్ స్టార్ హోటల్..

సీఐఐ సదస్సులో కీలక ఒప్పందం

- అమరావతిలో రూ.174 కోట్ల పెట్టుబడితో ఒబెరాయ్ హోటల్
- 150 ప్రత్యక్ష, 250 పరోక్ష ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- త్వరలో వెల్లడికానున్న హోటల్ నిర్మాణానికి సంబంధించిన సమగ్ర వివరాలు

విశాఖపట్నం: ఏపీ రాజధాని అమరావతిలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, ఆతిథ్య రంగాన్ని విస్తరించే దిశగా కీలక ముందడుగు పడింది. ప్రముఖ హోటల్ రంగ సంస్థ ఒబెరాయ్ గ్రూప్ అమరావతిలో ఫైవ్ స్టార్ లగ్జరీ హోటల్‌ను ఏర్పాటు చేయనుంది. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అవగాహన ఒప్పందం (ఎంఓయూ) అధికారికంగా కుదిరింది.
ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సీఆర్‌డీఏ అధికారులు, ఒబెరాయ్ గ్రూప్ ప్రతినిధులు ఈ ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ప్రతిపాదిత ప్రాజెక్ట్ ద్వారా రాజధాని నగరానికి దాదాపు రూ.174 కోట్ల మేర పెట్టుబడులు రానున్నాయి. ఈ లగ్జరీ హోటల్ ప్రాజెక్టు రాకతో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి.

2వ పేజీలో...



రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై

కేటీఆర్ ఫైర్

రూ.100 కోట్ల ఖర్చుపై ప్రశ్నలు

హైదరాబాద్, నవంబర్ 13: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు గుప్పించారు. 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. రాహుల్‌కు పలు ప్రశ్నలు సంధించారు. ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్.. ఉద్యోగాల కోసం పోరాడుతున్న నిరుద్యోగులపై దాడులు చేయించినప్పుడు రాహుల్ ఎక్కడున్నారని నిలదీశారు.

అవినీతి గురించి కేటీఆర్ మాట్లాడటం విడ్డూరం



- రాహుల్ గాంధీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తప్పబట్టిన పొన్నం ప్రభాకర్
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్కగ్రూప్-1 నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని విమర్శ
- కాంగ్రెస్‌కు హామీలు ఇవ్వడమే కాకుండా అమలు చేసే సత్తా ఉందని స్పష్టీకరణ

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తెలంగాణ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా స్పందించిన ఆయన, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్‌కు లేదంటూ ఘాటుగా బదులిచ్చారు. దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఘన చరిత్ర గాంధీ కుటుంబానిదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. "పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క గ్రూప్-1 నోటిఫికేషన్ అయినా ఇచ్చారా?" అంటూ కేటీఆర్‌పై మండిపడ్డారు.

2వ పేజీలో...



2వ పేజీలో...

ఏపీలో రూ.36 కోట్ల పెట్టుబడి..

ప్రభుత్వంతో మంచు మనోజ్ దంపతుల ఎంఓయూ

- విశాఖ సీఐఐ సదస్సులో ఎంవోయూ చేసుకున్న 'నమస్తే వరల్డ్'
- ఏపీలో రూ.36 కోట్ల పెట్టుబడి పెట్టనున్న మంచు మనోజ్ దంపతులు
- కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ప్లాంట్ ఏర్పాటుకు అవకాశం
- భారతీయ సంస్కృతి ఉట్టిపడే బొమ్మలు, హస్తకళల తయారీ
- పారిశ్రామికవేత్త హోదాలో ఒప్పందంపై సంతకం చేసిన భూమా మౌనిక

విశాఖపట్నం: విశాఖపట్నం వేదికగా జరుగుతున్న 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు-2026లో సినీ నటుడు మంచు మనోజ్, ఆయన అర్ధాంగి భూమా మౌనిక రెడ్డి స్థాపించిన 'నమస్తే వరల్డ్' స్టార్టప్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రంలో రూ.36 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ఈ ఎంవోయూ చేసుకున్నారు. పారిశ్రామికవేత్త హోదాలో, 'నమస్తే వరల్డ్' వ్యవస్థాపకురాలిగా భూమా మౌనిక రెడ్డి ఈ ఒప్పందంపై సంతకం చేశారు. కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో వీరి పరిశ్రమను ఏర్పాటు చేసే అవకాశం ఉంది.


ట్రాఫిక్ కష్టాలకు చెక్..



హైదరాబాద్, : హైదరాబాద్ పశ్చిమ ప్రాంత వాసులకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించే దిశగా మరో కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు పట్టాలెక్కనుంది. లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో నాలుగు లేన్ల స్టీల్ రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మించేందుకు అధికారులు రెడీ అయ్యారు. గుల్మోహర్ జంక్షన్ నుంచి బీహెచ్ఈఎల్ వరకు సుమారు 2 కిలోమీటర్ల పొడవున ఈ బ్రిడ్జిని నిర్మించనున్నారు. జంక్షన్ల అభివృద్ధితో కలిపి ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.308 కోట్లుగా నిర్ణయించారు. ఈ నిర్మాణం పూర్తయితే ఐటీ కారిడార్‌తో పాటు తెల్లాపూర్, నల్లగండ్ల, గచ్చిబౌలి ప్రాంతాల ప్రజలకు భారీ ఊరట లభించనుంది. తొలుత లింగంపల్లి రైల్వే ట్రాక్‌పై బౌస్ట్రింగ్ తరహా నిర్మాణాన్ని చేపట్టాలని ప్రతిపాదించారు. అయితే రైల్వే స్టేషన్‌లో భవిష్యత్తులో చేపట్టనున్న రైల్వే ట్రాక్‌ల దబ్లింగ్, ట్రిప్లింగ్ పనులను దృష్టిలో ఉంచుకుని డిజైన్‌లో మార్పులు చేశారు. రైల్వే అధికారులు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) అధికారుల సంయుక్త పరిశీలన తర్వాత స్టీల్ సూపర్‌స్ట్రక్చర్‌తో ఆర్ఓబీ నిర్మించాలని నిర్ణయించారు. సాధారణ కాంక్రీట్ నిర్మాణంతో పోలిస్తే స్టీల్ నిర్మాణం ద్వారా పనులను వేగంగా పూర్తి చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. అంతేకాకుండా నిర్మాణ సమయంలో రైళ్ల రాకపోకలకు, స్థానిక రహదారులపై వాహనాల ప్రయాణానికి తక్కువ అంతరాయం

2వ పేజీలో...

తెలుగు ప్రజలతో 'ఇందిరమ్మ' అనుబంధాన్ని గుర్తుచేసుకున్న సోనియా గాంధీ



మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ, తెలుగు ప్రజలతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని తన తాజా ఆత్మకథలో గుర్తుచేసుకున్నారు. తనకంటూ ఒక గుర్తింపు రాకముందు, రాజీవ్ గాంధీ భార్యగా కంటే కూడా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కోడలిగానే తెలుగు ప్రజలు తనను ఎంతగానో ఆదరించారని ఆమె వివరించారు. ఇటీవల ప్రచురితమైన "బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్" అనే తన జ్ఞాపకాల పుస్తకంలో ఈ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. 2004లో జన సంపర్క్ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించినప్పటి అనుభవాలను ఆమె పంచుకున్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌ను సందర్శించిన అనంతరం విజయవాడకు ప్రయాణిస్తుండగా, మార్గమధ్యంలో 'ఇందిరమ్మ'కు మద్దతుగా నినాదాలు వినిపించాయని తెలిపారు. ఈ ప్రయాణంలో రోడ్డు పక్కన నిల్చున్న లంబాడీ (బంజారా) మహిళల బృందం తన దృష్టిని ఆకర్షించిందని సోనియా పేర్కొన్నారు. వారి సాంప్రదాయ ఎరుపు, నీలం రంగుల లెహంగాలు, అద్దాలతో కుట్టిన ఓణీలు చూసి, తన మెహందీ వేడుక నాటి దుస్తులను గుర్తుచేసుకుని వాహనం ఆపానని చెప్పారు. ఆ మహిళలు ఆప్యాయంగా తన తలపై ఓణీ కప్పి, తమ సంప్రదాయ దుస్తులకు ఉన్న ప్రాముఖ్యతను తెలుసుకుని ఆనందంతో నాట్యం చేశారని, తనను కూడా అందులోకి లాగారని సోనియా రాశారు. 'నువ్వు ఇందిరమ్మ కోడలివి, అందుకే నీకు, కాంగ్రెస్‌కు ఓటేస్తాం' అని ఆ మహిళలు తనతో చెప్పిన మాటలు ఎప్పటికీ గుర్తుంటాయని సోనియా తెలిపారు. ఈ సంఘటన ప్రజల నాడిని అర్థం చేసుకోవడానికి, తన రాజకీయ ప్రయత్నాలను కొనసాగించడానికి ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చిందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ పుస్తకంలో తెలుగు నేతలకు సంబంధించిన పలు పాత రాజకీయ సంఘటనలను కూడా సోనియా ప్రస్తావించారు. 1969 రాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్ సిండికేట్ అభ్యర్థి అయిన నీలం సంజీవరెడ్డికి వ్యతిరేకంగా ఇందిరా గాంధీ.. వీవీ గిరికి మద్దతిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఆత్మప్రబోధానుసారం ఓటు వేయాలన్న పిలుపుతో గిరి విజయం సాధించిన తీరును వివరించారు. అలాగే, 1975లో అలహాబాద్ హైకోర్టు తీర్పు తర్వాత నెలకొన్న రాజకీయ సంక్షోభం సమయంలో జరిగిన పరిణామాలను కూడా ఆమె ఈ పుస్తకంలో పొందుపరిచారు.

ట్రాఫిక్ కష్టాలకు చెక్..

మొదటిపేజీ తరువాయి...

కలిగే అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులో గుల్మోహర్ జంక్షన్ వైపు నుంచి రెండు లేన్ల అప్‌ర్యాంప్‌ను కూడా నిర్మించనున్నారు. ప్రాజెక్టు రూపకల్పనలో మరో కీలక మార్పు చేశారు. హైదరాబాద్ యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (హెచ్‌యూఎంటీఏ)తో చర్చల తర్వాత గచ్చిబౌలి–బీహెచ్‌ఈఎల్ వైపు వెళ్లే రహదారిని గుల్మోహర్ పార్క్ జంక్షన్ దాటి పొడిగించేలా బ్లూప్రింట్‌ను సవరించారు. దీనివల్ల గచ్చిబౌలి నుంచి బీహెచ్‌ఈఎల్ వైపు వెళ్లే వాహనాలు నేరుగా ప్రయాణించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం వాహనాల రద్దీతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నల్లగండ్ల ఆర్ఓబీపై ఒత్తిడి కూడా తగ్గనుంది.మరోవైపు.. శేరిలింగంపల్లి ఆర్ఓబీ నుంచి బీహెచ్‌ఈఎల్ వైపు వెళ్లే మార్గంలో తరానగర్ సమీపంలో ట్రాఫిక్ సమస్యను అధికారులు గుర్తించారు. ప్రస్తుతం 60 నుంచి 80 అడుగుల వెడల్పు ఉన్న ఈ రహదారిని ఆమోదించిన రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ ప్రకారం 100 అడుగులకు విస్తరించాల్సి ఉంది. ఈ అవసరాలను పరిగణనలోకి తీసుకుని గచ్చిబౌలి వైపు నుంచి వచ్చే 2 లేన్ల అప్‌ర్యాంప్‌ను కూడా పొడిగించేలా అంచనాలను సవరించారు. ఈ బ్రిడ్జి నిర్మాణం వల్ల ముఖ్యంగా తెల్లాపూర్ ప్రాంత ప్రజలకు పెద్ద ప్రయోజనం కలగనుంది.

గత కొన్నేళ్లుగా వేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్‌లో నివాస సముదాయాలు పెరుగుతుండటంతో గచ్చిబౌలి, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలకు వెళ్లే వారి సంఖ్య కూడా అధికమైంది. అయితే లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని అండర్‌పాస్ (ఆర్‌యూబీ) వద్ద నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



ముఖ్యంగా వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసినప్పుడు అండర్‌పాస్‌లోకి నీరు చేరి రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఆశ్రయించాల్సి వస్తోంది. రైల్వే ట్రాక్ దాటేందుకే అదనంగా 15 నుంచి 20 నిమిషాల సమయం వృథా అవుతోందని స్థానికులు వాపోతున్నారు. కొత్త ఆర్ఓబీ అందుబాటులోకి వస్తే వర్షపు నీటితో అండర్‌పాస్ మూసుకుపోయే సమస్య నుంచి ఉపశమనం లభించనుంది.జంక్షన్ల అభివృద్ధితో కలిపి ఈ ప్రాజెక్టుకు రూ.308 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఇందులో ఆర్ఓబీ నిర్మాణ పనులకు సంబంధించి హెచ్‌ఈఎస్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు రూ.133.36 కోట్లతో టెండర్ ఆమోదించినట్లు తెలుస్తోంది. ప్రాజెక్టు పూర్తయితే లింగంపల్లి, తెల్లాపూర్, నల్లగండ్ల, గచ్చిబౌలి, బీహెచ్‌ఈఎల్ ప్రాంతాల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా ఐటీ ఉద్యోగులు, స్థానిక నివాసితులకు ప్రయాణ సమయం ఆదా కావడంతో పాటు పశ్చిమ హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీ తగ్గేందుకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది.

హైదరాబాద్‌లో 3 కారిడార్లలో పీఆర్‌టీఎస్..

మొదటిపేజీ తరువాయి...

కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్ నుంచి దుర్గం చెరువు, రహేజా మైండ్‌స్పేస్ మీదుగా బయోడైవర్సిటీ మెట్రో స్టేషన్ వరకు పీఆర్టీఎస్‌ను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్ నగరంలోని ఐటీ సంస్థలు ప్రధానంగా పశ్చిమ ప్రాంతంలోని హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్ ప్రాంతాల్లో ఉన్నాయి. దీంతో ఐటీ ఉద్యోగులు ఎక్కువగా కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, మియాపూర్, నిజాంపేట్, బాచుపల్లి, చందానగర్ ప్రాంతాల్లో ఎక్కువగా నివసిస్తున్నారు. మియాపూర్ నుంచి రాయదుర్గం వరకు మెట్రో సేవలు అందుబాటులో ఉన్నాయి. అయితే మెట్రోలో వెళ్లాలంటే చుట్టూ తిరుగుతూ అమీర్‌పేట మీదుగా 17 కి.మీ. ప్రయాణించాల్సి వస్తోంది. అంతే కాకుండా అమీర్‌పేటలో రైలు మారాలి. అత్యంత రద్దీగా ఉండే ఈ మార్గంలో.. ఎక్కువ దూరం ప్రయాణించడం, రైలు మారాల్సి రావడం ఐటీ ఉద్యోగులకు ఇబ్బందికరంగా ఉంది. దీంతో చాలా మంది ఇప్పటికీ కార్లు, బైకుల, ట్యాక్సీల మీదే ఆఫీసులకు వెళ్తున్నారు. దీంతో గచ్చిబౌలి నుంచి కేపీహెచ్‌బీ వెళ్లే రూట్‌లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోంది. పీఆర్టీఎస్ అందుబాటులోకి వస్తే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దీంతో డిసెంబర్ నాటికి టెండర్లు పూర్తి చేసి.. 2027 చివరి నాటికి పీఆర్టీఎస్‌ను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఐటీ కారిడార్‌లో పీఆర్టీఎస్ సాధ్యాసాధ్యాలపై లీ అసోసియేట్స్ సమర్పించిన రిపోర్టు ఇప్పటికే సిద్ధంగా ఉంది



కాబట్టి వెంటనే పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ నగరంలోని ఐటీ కారిడార్లలో మొత్తం 34.46 కిలోమీటర్ల మేర పీఆర్టీఎస్‌ను ప్రతిపాదించారు. అయితే తక్షణ ప్రాధాన్యంగా కేపీహెచ్‌బీ నుంచి రాయదుర్గం వరకు 7.62 కి.మీ. మార్గాన్ని మొదటి జోన్‌లో భాగంగా అందుబాటులోకి తేనున్నారు. తర్వాత దీన్ని మిగతా ఐటీ కారిడార్ మొత్తానికి విస్తరించనున్నారు. ఐటీ కారిడార్‌తోపాటు హైదరాబాద్ కోర్ సిటీలోనూ మరో రెండు మార్గాల్లో పీఆర్టీఎస్ ఏర్పాటు చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. ఎల్బీ స్టేడియం నుంచి రాణిగంజ్ బస్టాండ్ వరకు ఒక లైన్ కాగా.. అసెంబ్లీ మెట్రో నుంచి బేగంపేటకు మరో లైన్ ఉండనుంది. ఎల్బీ స్టేడియం నుంచి అంబేద్కర్ విగ్రహం, ఇందిరా పార్క్, లోయర్ ట్యాంక్ బండ్ మీదుగా రాణిగంజ్ బస్టాండ్ వరకు మొదటి లైన్ ఉంటుంది. రెండో లైన్లో రవీంద్ర భారతి, సచివాలయం, ఐమ్యాక్స్ ప్రాంతాలు కూడా కవర్ అవుతాయి. అయితే వీటిలో అసెంబ్లీ నుంచి బేగంపేట పీఆర్టీసీ లైన్ ఏర్పాటు కొంత ఆలస్యమయ్యే అవకాశం ఉంది.

రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై కేటీఆర్ ఫైర్..



మొదటిపేజీ తరువాయి...

మహిళా ప్రజాప్రతినిధుల చీరలు లాగి, అసెంబ్లీ ఎదుటే దాడులు చేసినప్పుడు, రైతుల ఆత్మహత్యలు, చేనేత కార్మికుల బలవన్మరణాలపై మాట్లాడేందుకు సమయంలేదా అంటూ రాహుల్‌పై విరుచుకుపడ్డారు. కేటీఆర్ పోస్ట్..: 'ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఉద్యోగాల కోసం పోరాడుతున్న నిరుద్యోగ విద్యార్థులను పోలీసులతో గొంతు నులిమి, దాడులు చేయించినప్పుడు మీరు ఎక్కడున్నారు రాహుల్ గాంధీ? లగచర్లలో గిరిజన మహిళలను వారి భూముల కోసం పోరాడుతున్నందుకు కొట్టినప్పుడు, దుస్తులు చింపి అవమానించినప్పుడు మీకు చలనం కలగలేదా? హైడ్రా బుల్డోజర్లతో కష్టపడి జీవిస్తున్న తెలంగాణ ప్రజల ఇళ్లను కూల్చివేస్తున్నప్పుడు మీరు ఢిల్లీలో నిద్రపోతున్నారా? కంచ గచ్చిబౌలి హెచ్‌సీయూ భూముల్లో రాత్రికి రాత్రే 10 వేలకు పైగా చెట్లను నరికివేసి, జింకలు, నెమళ్లు సహా విలువైన జీవవైవిధ్యాన్ని ధ్వంసం చేసినప్పుడు.. కేటీఆర్ పార్కును నాశనం చేస్తున్నప్పుడు మీ గొంతు ఎందుకు పెగల్లేదు? రాజ్యాంగబద్ధమైన ప్రక్రియలను అపహాస్యం చేస్తూ, 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకున్నప్పుడు మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? మహిళా ప్రజాప్రతినిధుల చీరలు లాగి, అసెంబ్లీ ఎదుటే దాడులు చేసినప్పుడు కనీసం ఒక్క మాటైనా మాట్లాడారా రాహుల్ గాంధీ? రైతుల ఆత్మహత్యలు, చేనేత కార్మికుల బలవన్మరణాలు, అర్ధరాత్రి వేళ జర్నలిస్టుల అరెస్టులు, కార్పొరేట్ అనుకూల విధానాలు, భూకబ్జాలపై మాట్లాడటానికి మీకు సమయం లేదా? మీ సొంత పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులే బహిరంగంగా అవినీతి గురించి మాట్లాడుతున్నారు. అయినా మీరు నోరు ఎందుకు మెదపడం లేదు? అవసరమైనప్పుడు మౌనం వహించారు.. ఇప్పుడు మాత్రం తెలంగాణ ప్రజల సొమ్ము రూ.100 కోట్లతో ప్రచార ఆర్భాటం కోసం సిగ్గులేకుండా వచ్చారా? రాహుల్ గాంధీ.. తెలంగాణ ప్రజల సొమ్ముతో ఈ ప్రచార పర్యటనలు చేయడానికి మీకు ఎవరు అధికారం ఇచ్చారు? తెలంగాణ ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం ఉందా?' అంటూ ఎక్స్‌లో కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

బీర్ల ఐలయ్య బ్రోకర్ లెక్క మాట్లాడుతున్నడు

మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్



హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌సింగరేణి ప్రాంతంలో మూడు మీటింగ్ విజయవంతం కావడంతో కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక ఇష్టమున్నట్లు మాట్లాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , .బీ ఆర్ ఎస్ నేత ఒంటెద్దు నరసింహ రెడ్డితో కలసి ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల సమస్యలతో మాట్లాడగానే 34శాతం లాభాల వాటాను ప్రభుత్వం ప్రకటించిందని, ఆదిలాబాద్,నిర్మల్ రైతు గర్జనలో కూడా అత్య అద్భుతమైన ప్రసంగం చేశారని గుర్తుచేశారు. ప్రతిపక్ష నేతగా కేటీఆర్ ప్రజా సమస్యలపై హుందాగా మాట్లాడుతుండగా కాంగ్రెస్ నాయకుడు బీర్ల ఐలయ్య విప్ పదవి కోసం బ్రోకర్‌లా మాట్లాడుతున్నారని విమర్శించారు. మొన్న డిఫెండర్ కారు కొని అందరికీ దావత్ ఇచ్చాడని, ఇచ్చిన తర్వాత అది వైరల్ కావడంతో కొడుకు కొనిచ్చాడని మాట మార్చాడని దుయ్యబట్టారు. స్కూల్‌లో చదువుతున్న కొడుకు కారును ఎలా కొనిస్తాడని అనుమానం వ్యక్తం చేశారు. ఒక్క కంపెనీలో భూములు అమ్మి అనేక మందిని మోసం చేసినందుకే మోసగాడు, బ్రోకర్ అంటున్నానని వెల్లడించారు. కేసీఆర్ కట్టించిన యాదాద్రి ఆలయం చూపించి ప్రజలను మోసం చేసిన ఘనత బీర్లకే దక్కిందని పేర్కొన్నారు. రైతుల ఎండిన పంటలు పరిశీలించి వారికి నష్ట పరిహారం ఇచ్చే దమ్ము ప్రభుత్వానికి ఉందా అంటూ ప్రశ్నించారు. గడ్డం పెంచుకుంటే నాలాగా అవుతారా అంటు ఎగతాళి చేతున రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. ఓటు నోటు కేసులో దొంగలాగా చిక్కిన మీరు అలాంటి దొంగ లాగా కేటీఆర్ ఎందుకు అవుతాడని అన్నారు. భారత్ సమ్మిట్‌ను ప్రజల సొమ్ముతో ఎందుకు పెడుతున్నా రని విమర్శించారు. సమ్మిట్‌ల పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత బిర్లా ఐలయ్య స్పెక్ట్రా మీద విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు.

విధులకు గైర్హాజరైన హెచ్ఎం, ఆరుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ

మహబూబ్‌నగర్ : విధులకు గైర్హాజరైన హెచ్ఎం, ఆరుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జడ్చర్ల మండలం నస్రుల్లాబాద్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడి తో పాటు ఆరుగురు ఉపాధ్యాయులు ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. దీనిపై అదనపు కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విధులకు గైర్హాజరైన ప్రధానోపాధ్యాయుడు, ఆరుగురు ఉపాధ్యాయులకు వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.

అల్లవాడ గేట్ సమీపంలో ఆర్మీ వ్యాన్ బోల్తా..

ఎనిమిది మంది జవాన్లకు తీవ్రగాయాలు



చేవెళ్ల : ఆర్మీ వ్యాన్ బోల్తాపడిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చేవెళ్ల మండల పరిధి అల్లవాడ గ్రామ గేట్ సమీపంలో ఆర్మీ వ్యాన్ బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న జవాన్లకు తీవ్ర గాయాలైనట్లుఅందులో ఎనిమిది మంది జవాన్ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.చికిత్స నిమిత్తం గోల్కొండ దవాఖానకు తరలించినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సింది. ఎదురుగా వస్తున్న మరో కారును తప్పించబోయి ప్రమాదానికి గురైనట్లు స్థానికులు తెలిపారు. డ్రైవింగ్ ట్రైనింగ్ లో ఉన్న హవల్దార్ అవిందర్ తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు.ప్రస్తుతానికి అందరి పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు.

హైదరాబాద్‌కు బిల్ గేట్స్‌ను నేనే రప్పించా..

మొదటిపేజీ తరువాయి...

దేశంలోనే తొలిసారి విద్యుత్ సంస్కరణలను తెచ్చా..: భారత దేశంలో మ్యాథ్స్, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ప్రావీణ్యం సాధించిన విద్యార్థులు ఉంటారని... ఇది ఐటీ రంగానికి ఉపయోగపడుతుందని నాడు బిల్ గేట్స్‌కు వివరించానని సీఎం తెలిపారు. ఐటీ రంగానికి అవసరమైన మానవ వనరులను అందుబాటులోకి తెచ్చేందుకు ఇంజినీరింగ్ కాలేజీలకు ఎక్కువగా అనుమతులిచ్చామని చెప్పారు. ఐటీకి తాను ప్రాధాన్యమిస్తుంటే నాటి ప్రతిపక్షాలు విమర్శలు చేసేవని గుర్తుచేశారు. ఐటీ సంస్కరణలే కాకుండా.. దేశంలోనే తొలిసారి విద్యుత్ సంస్కరణలను కూడా తెచ్చినట్లు చెప్పారు.

ఏఐ, డెమోగ్రాఫిక్ డివిడెంట్‌పై ప్రస్తావన: సీఐఐ భాగస్వామ్య సదస్సులోఏఐ, డెమోగ్రాఫిక్ డివిడెండ్ వంటి అంశాలను ఫైర్ సైడ్ చాట్‌లో సీఎం ప్రస్తావించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం వల్ల కలిగే లాభాలను వివరించారు.వివిధ దేశాల్లోభవిష్యత్తులో యువ కుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని నివేదికలు వస్తున్నాయని అన్నారు. భారత దేశానికి యువత అత్యంత బలమైన మానవ వనరు లని... జనాభానే దేశానికి సంపదని చెప్పారు. ఉద్యోగాల కల్పనకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు.ఏఐ, క్వాంటంవంటి రంగా లతో పాటు..సేవల రంగంలో ముఖ్యంగాటూరిజం రంగంలో ఎక్కువ ఉపాధి లభించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో అభివృద్ధి కూడా వేగంగా జరుగుతోంద న్నారు. అమెరికా,యూరప్ వంటి దేశాలు అభివృద్ధి చెందిన దేశాలుగా రూపాంతరం చెందడానికి చాలా కాలం పట్టిందని గుర్తు చేశారు. పేదలను ఆదుకోండి.. చేయూతనివ్వండి: అందుబాటులోకి వస్తున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవడం... భవిష్యత్ రంగాలను అంచనా వేసుకుని దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని యువతకు సీఎం చంద్రబాబు సూచనలు చేశారు. పీ3 విధానంలో మౌళిక సదుపాయాలు అభివృద్ధి చెందాయని... ఇదే సమయంలో కొందరు అద్భుతమైన ప్రగతి సాధించారని చెప్పారు. పేదలకు–ధనవంతులకు మధ్యనున్న అంతరాలను తగ్గించేందుకు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రతి కార్పొరేట్ యాజమాన్యంలోనూ పేదలను ఆదుకోవాలని.. వారికి చేయూతనివ్వాలనే ఆలోచన కలగాలన్నారు. కార్పొరేట్ సంస్థలు పేదలకు చేయూతనివ్వకుంటే.. అంతరాలు పెరిగితే పేద, మధ్య తరగతి ప్రజల్లో నిరాశా నిస్పృహలు పెరుగుతాయని.. ఇవి అంతిమంగా ఆందోళనలకు దారి తీస్తాయని చెప్పుకొచ్చారు. ఇప్పటికే కొన్ని దేశాల్లో ఈ తరహా వాతావరణం చూస్తున్నామని తెలిపారు.

ప్రతి కుటుంబానికి భరోసా, భద్రత..: పేదలను ఆదుకునేందుకు ధనవంతులు... కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి భరోసా, భద్రత కలిగించేలా పనిచేస్తున్నామని వివరించారు. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజలు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఇలా చేస్తున్నాం కాబట్టే.. ఓపీ జిందాల్ యూనివర్సిటీ విడుదల చేసిన నివేదిక ప్రకారం తలసరి ఆదాయంలో ఏపీ 13వ స్థానంలో ఉందని..జీవన ప్రమాణాల విషయంలో రెండో స్థానంలో ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఏపీ రాజధానిలో ఒబెరాయ్ ఫైవ్ స్టార్ హోటల్..

మొదటిపేజీ తరువాయి...

దాదాపు 150 మందికి ప్రత్యక్షంగా, మరో 250 మందికి పరోక్షంగా.. మొత్తంగా 400 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, టీజీ భరత్, బీసీ జనార్దన్‌రెడ్డిలతో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దే క్రమంలో ప్రముఖ బ్రాండ్లు రాజధానికి రావడం విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. హోటల్ నిర్మాణానికి సంబంధించిన సమగ్ర వివరాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి.

అవినీతి గురించి కేటీఆర్ మాట్లాడటం విడ్డూరం

మొదటిపేజీ తరువాయి...

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రూప్–1 నోటిఫికేషన్ ఇవ్వడమే కాకుండా, పకడ్బందీగా పరీక్షలు కూడా నిర్వహించిందని వివరించారు. కాంగ్రెస్‌కు హామీలు ఇవ్వడమే కాదు.. వాటిని అమలు చేసే సత్తా కూడా ఉందని స్పష్టం చేశారు. అవినీతి గురించి కేటీఆర్ మాట్లాడటం వింతగా ఉందని మంత్రి ఎద్దేవా చేశారు.

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఫార్ములా ఈ రేస్ వ్యవహారం, కాళేశ్వరం ప్రాజెక్టు, విద్యుత్ కొనుగోళ్లు, అసైన్డ్ భూముల కేటాయింపుల్లో జరిగిన అక్రమాలకు కేటీఆర్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నేరెళ్లలో దళితులపై దాడులు, ఖమ్మంలో రైతులకు సంకెళ్లు వేయడం, మల్లన్నసాగర్ నిర్వాసితులపై లాఠీఛార్జ్ వంటి ఘటనలు బీఆర్ఎస్ పాలన వైఫల్యాలకు నిదర్శనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

ఏపీలో రూ.36 కోట్ల పెట్టుబడి..

మొదటిపేజీ తరువాయి...

ఈ స్టార్టప్ ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా పిల్లల ఆటబొమ్మలు, హస్తకళా ఉత్పత్తులను తయారు చేసి స్వదేశీ కళాకారులకు ప్రోత్సాహం అందించనున్నారు. ఈ సందర్భంగా భూమా మౌనిక మాట్లాడుతూ.. సీఐఐ సదస్సు ద్వారా ఎంతో మంది హస్తకళాకారులు, యువ పారిశ్రామికవేత్తలు ఒకే వేదికపైకి రావడం సంతోషంగా ఉందన్నారు. స్థానిక కళాకారులు, స్టార్టప్‌ల ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ అవకాశాలు కల్పించడంలో ఈ సదస్సు కీలక పాత్ర పోషిస్తోందని అభిప్రాయపడ్డారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఏపీ ప్రభుత్వానికి, నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

సంపాదకీయం

అమెరికా టార్గెట్ గా హానీట్రాప్

చిప్ తయారీ దిగ్గజం ఎన్విడియా సీఈవో జెన్సన్ హువాంగ్ చుట్టూ వివాదం మరింత ముదురుతోంది. చైనా గూఢచర్య కార్యకలాపాలతో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్న అలిస్ హువాంగ్‌తో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయన్న ఆరోపణలపై సంస్థ స్వతంత్ర దర్యాప్తు ప్రారంభించింది. ఇందుకోసం ప్రముఖ అమెరికా న్యాయ సంస్థ వాచెల్, లిప్టన్, రోసెన్ అండ్ కట్జ్‌ను నియమించింది. మరోవైపు ఉద్యోగులతో జరిగిన అంతర్గత సమావేశంలో తన వ్యక్తిగత తప్పిదాన్ని అంగీకరించి, కుటుంబానికి కలిగించిన బాధకు హువాంగ్ క్షమాపణలు చెప్పినట్లు సమాచారం.గతంలో ఓపెన్ఏఐ, సేల్స్‌ఫోర్స్ వంటి దిగ్గజాల తరపున వాదించిన ఈ న్యాయసంస్థ, హువాంగ్ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు జరపనుంది. ఆర్థిక మోసాలు, క్రిమినల్ కేసులను వాదించడంలో అపార అనుభవం ఉన్న న్యూయార్క్ సదరన్ డిస్ట్రిక్ట్ మాజీ అటార్నీ జూన్ కిమ్ ఈ దర్యాప్తునకు నేతృత్వం వహించనున్నారు. గతంలో ఆయన న్యూయార్క్ సదరన్ డిస్ట్రిక్ట్‌లో తాత్కాలిక ఫెడరల్ అటార్నీగా పనిచేశారు. పెద్ద సంస్థలకు సంబంధించిన క్లిష్టమైన న్యాయపరమైన వ్యవహారాలు, దర్యాప్తుల్లో ఈ న్యాయ సంస్థకు అనుభవం ఉంది. 2021లో అప్పటి న్యూయార్క్ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలపై జరిగిన విచారణలోనూ కిమ్ కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు హువాంగ్ వ్యవహారంలోనూ స్వతంత్రంగా అన్ని అంశాలను పరిశీలించనున్నారు.ఎన్విడియా స్వతంత్ర డైరెక్టర్లతో కూడిన కమిటీ విచారణను పర్యవేక్షించనుంది. జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలు, సంస్థ రహస్యాలు బయటకు వెళ్లినట్లు ప్రస్తుతం తమ వద్ద ఆధారాలు లేవని ఎన్విడియా ఇప్పటికే స్పష్టం చేసింది. అయినప్పటికీ అందుబాటులో ఉన్న సమాచారాన్ని బోర్డు సమగ్రంగా పరిశీలిస్తుందని తెలిపింది. ఈ విచారణకు హువాంగ్ పూర్తిగా సహకరిస్తారని వెల్లడించింది. ఇదే అంశంపై అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ కూడా విచారణ జరుపుతోంది. ఈ దర్యాప్తులో భాగంగా అలిస్ హువాంగ్‌ను విచారించే అవకాశం ఉందా లేదా అన్న దానిపై ఇంకా స్పష్టత రాలేదు.'ది న్యూయార్క్ టైమ్స్' కథనం ప్రకారం, అలిస్ హ్వాంగ్ అనే చైనా వ్యాపారవేత్త.. చైనా తరపున గూఢచర్యానికి పాల్పడుతున్నారని అమెరికా నిఘా అధికారులు అనుమానిస్తున్నారు.ఎన్విడియా సీఈఓ, దాని సహ వ్యవస్థాపకుడైన జెన్సన్ హ్వాంగ్‌తో అలిస్‌కు సన్నిహిత సంబంధం ఉందని అధికారులు భావిస్తున్నారు.హ్వాంగ్ తన భార్యకు నమ్మకద్రోహం చేసినట్లు అంగీకరించి, భార్యకు, పిల్లలకు క్షమాపణలు చెప్పారు.ఈ కథనాలపై ఎన్విడియా ఒక స్వతంత్ర దర్యాప్తును ప్రారంభించింది. అయితే, దీనివల్ల అమెరికా జాతీయ భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లలేదని ఆ సంస్థ పేర్కొంది.ఈ విషయంపై ఎఫ్‌బీఐ కూడా దర్యాప్తు చేస్తోందని అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ తెలిపారు. హ్వాంగ్‌తో తాను మాట్లాడినట్లు ట్రంప్ వెల్లడించారు.గూఢచర్యంలో అమెరికాను టార్గెట్‌గా చేసుకున్న చైనా ఇందుకోసం హ్వాంగ్‌ను పావుగా వాడుకున్నట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి..ది న్యూయార్క్ టైమ్స్' నివేదిక ప్రకారం గూఢచర్యం చేసే ఉద్దేశ్యంతో చైనా అగ్రశ్రేణి గూఢచార సంస్థ ఆలిస్ హ్వాంగ్‌ను నియమించుకుందని అమెరికా అధికారులు భావించారు. ఆమె ప్రస్తుతం ఎక్కడ ఉన్నారో తెలియదు.ఆలిస్ హ్వాంగ్‌కు జెన్సన్ హ్వాంగ్‌తో ఎలాంటి కుటుంబ సంబంధం లేదు. మార్చి- నవంబర్ 2023 మధ్య ఆమె సింగపూర్‌కు చెందిన డేటా సెంటర్ కంపెనీ మెగాస్పీడ్‌లో ఒక ఉన్నత పదవిని నిర్వహించారు. ఈ సంస్థ చైనాకు ఎన్విడియా చిప్‌ల రవాణాను సులభతరం చేసిందనే అనుమానం ఉండేది. అయితే, ఈ విషయంపై విచారణ జరిపి, ఆ ఆరోపణలు అవాస్తవమని తేలిందని ఎన్విడియా పేర్కొంది.మెగాస్పీడ్‌పై గతంలో వచ్చిన ఆరోపణలపై సింగపూర్ ప్రభుత్వం విచారణ జరుపుతోంది. ఆ ఆరోపణల ప్రకారం, ఉన్నత శ్రేణి ఎన్విడియా చిప్‌లపై అమెరికా విధించిన ఎగుమతి ఆంక్షలను ఆ కంపెనీ తప్పించుకోవడానికి ప్రయత్నించింది. ఈ విషయంపై వ్యాఖ్య కోసం మెగాస్పీడ్‌ను సంప్రదించింది.గత నెలలో, ప్రస్తుత నాయకత్వం ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిందని, అంతర్గత విచారణ జరిపేందుకు న్యాయ సలహాదారులను నియమించిందని ఆ కంపెనీ 'ది న్యూయార్క్ టైమ్స్'కు తెలిపింది.నిఘా పెట్టినప్పుడు ఆలిస్ హ్వాంగ్‌కు ఒక అమెరికా పౌరుడికి మధ్య సంభాషణలు జరిగినట్లు తేలింది. 'అన్‌మాస్కింగ్' అనే ప్రక్రియ ద్వారా పరిశోధించినప్పుడు ఆ వ్యక్తి జెన్సన్ హ్వాంగ్ అని గుర్తించారు.అయితే, హ్వాంగ్ లే అనే మరో పేరు కూడా ఉన్నా ఆలిస్ హ్వాంగ్ ఎలాంటి సమాచారాన్ని సేకరించి బీజింగ్‌కు పంపారు అన్నది స్పష్టంగా తెలియలేదు..అమెరికా గూఢచార అధికారులు లేవనెత్తిన ఆందోళనల గురించి తమ కంపెనీకి తెలుసా అని అడిగినప్పుడు, తమకు అలాంటి సమాచారం తెలియదని ఎన్విడియా ఖండించింది.''ఒకవేళ మేం ఏదైనా నిజమైన ముప్పును ఎదుర్కొంటున్నట్లయితే, అమెరికా ప్రభుత్వం మాకు తెలియజేసి ఉండేదని భావిస్తున్నాం" అని ఎన్విడియా ప్రతినిధి బీబీసీతో అన్నారు.మరోవైపు ఈ గూఢచర్యం ఆరోపణలను చైనా తోసిపుచ్చింది. విదేశాంగ శాఖ ప్రతినిధి గ్వో జియాకున్ ఒక మీడియా సమావేశంలో "మేం ఇప్పటికే స్పందించాం. చైనా గూఢచర్యానికి సంబంధించిన ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి. ఊహాగానాలపై ఆధారపడినవి. చైనా ప్రతిష్ఠను దెబ్బతీయడానికి ఉద్దేశించినవి" అని అన్నారు.ఆలిస్ హ్వాంగ్ చైనా కోసం గూఢచర్యం చేస్తున్నారని ఆరోపిస్తూ డోనల్డ్ ట్రంప్‌కు గత సంవత్సరమే నిఘా నివేదికలు అందాయని అక్టోబర్ చివరిలో 'ది న్యూయార్క్ టైమ్స్' కథనం రాసింది.మరోవైపు హ్వాంగ్ గురించి అడిగినప్పుడు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.హ్వాంగ్ 1980ల ప్రారంభంలో ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీలో తన కాబోయే భార్య లారీ మిల్స్‌ను కలిశాడు. ఆ సమయంలో, వారిద్దరూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదువుతూ ఒకే ల్యాబ్‌లో పనిచేసేవారు.వారు ఎన్విడియాను సహ-స్థాపించడానికి సుమారు ఎనిమిది సంవత్సరాల ముందు, 1985లో వివాహం చేసుకున్నారు. వారికి మాడిసన్, స్పెన్సర్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు.2007లో, వారిద్దరూ జెహెచ్ అండ్ ఎల్ హ్వాంగ్ ఫౌండేషన్‌ను స్థాపించారు. ఎన్విడియా స్టాక్ ధరలో వేగవంతమైన పెరుగుదల కారణంగా, గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఫౌండేషన్ ఆస్తులు గణనీయంగా పెరిగాయి. దీని విలువ 9 బిలియన్ డాలర్లకు పైగా ఉంటుందని అంచనా.ఈ ఫౌండేషన్ ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలలోని ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లకు మిలియన్ల డాలర్లను విరాళంగా ఇచ్చింది.హ్వాంగ్ ఎప్పుడూ తనను తాను ఒక ఫ్యామిలీ మ్యాన్‌గా చూపించుకునేందుకు ప్రయత్నించేవారని హ్వాంగ్ బయోగ్రఫీ రచయిత స్టీఫెన్ విట్ చెప్పారు."ఆయన తన భార్యను పొగుడుతూ ఆమె గురించి చాలా మంచి విషయాలు చెబుతారు. అయితే ఇలాంటి విషయాలు బయటపడితే ఏ కుటుంబానికైనా తీవ్రమైన బాధ కలుగుతుంది. తనను తాను ఒక కుటుంబ పెద్దగా చూపించుకోవడానికి, తన పిల్లలను తన దగ్గర ఉంచుకోవడానికి ఎంతో కృషి చేసిన వ్యక్తిపై ఆ ప్రభావం మరింత ఎక్కువగా ఉండొచ్చు" అని స్టీఫెన్ విట్ చెప్పారు.

తారెత్తిస్తున్న ధరలు



న్యూఢిల్లీ,: ధరలు తారెత్తిస్తున్నాయి. గత నెల అక్టోబర్‌లో వినియోగ దారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం 6.09 శాతానికి ఎగబాకింది. రెండేండ్ల తర్వాత మళ్లీ భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) గరిష్ఠ సహన పరిమితి 6 శాతాన్ని దాటింది. ద్రవ్యోల్బణం కనిష్ఠంగా 2 శాతం, గరిష్ఠంగా 6 శాతం మధ్యే ఉండాలన్నది ఆర్బీఐకి ఉన్న లక్ష్యం. కాగా, 2024 అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 6.25 శాతంగా నమోదైంది. మళ్లీ ఇప్పుడే ఆ దరిదాపుల్లోకి వెళ్లింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో 5.54 శాతంగానే ఉన్నది.

అన్ని రంగాల్లో దౌడు తీస్తున్న రేట్లు: గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఆహార ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో 7.74 శాతంగా ఉంటే, అక్టోబర్‌లో 8.94 శాతానికి పెరిగింది. ఆహార వస్తువులు, సేవలతో కూడిన 12 విభాగాల్లో 11 విభాగాల్లో ద్రవ్యోల్బణం ఎగిసినట్టు తేలింది. రెస్టారెంట్, వసతి సేవల్లో 10.06 శాతం, ఆహార, పానీయాల విభాగంలో 8.51 శాతం, వ్యక్తిగత సంరక్షణ, ఇతర వస్తువులు, సేవల్లో 10.14 శాతం ద్రవ్యోల్బణం నమోదైంది.

కూరగాయలు, పండ్ల ధరలకు రెక్కలు: అధిక ద్రవ్యోల్బణం నమోదైన ఐదు ప్రధాన వస్తువులు, సరుకుల్లో ఉల్లిగడ్డ (116.22 శాతం), వెల్లుల్లి (60.74 శాతం), వెండి నగలు (52.39 శాతం), అల్లం (48.32 శాతం), నిమ్మకాయలు (47.30 శాతం) ఉన్నాయి. అలాగే పండ్లు, కూరగాయల రేట్లూ తారెత్తిస్తున్నాయి. ఈ క్రమంలో ఎల్ నినో కారణంగా దేశవ్యాప్తంగా అల్ప వర్షపాతం, జలాశయాల్లో నీటి నిల్వలు అడుగంటిపోవడం వల్ల రబీ పంటల పరిస్థితి, ఆహార ద్రవ్యోల్బణంపై ఆందోళనలు మరింత పెరుగుతున్నాయి. ఇక అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో అంతర్జాతీయ మార్కెట్‌లో పెరిగిన ముడి చమురు ధరలు సైతం గత నెల ద్రవ్యోల్బణాన్ని పరుగులు పెట్టించాయి. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్న నేపథ్యంలో రవాణా ఖర్చులు పెరిగిపోవడం అన్ని వస్తూత్పత్తుల రేట్లను ఎగదోసింది.

గృహ, వాహన రుణాలపై వడ్డీ భారం: రిటైల్ ద్రవ్యోల్బణం ఎగిసిన నేపథ్యంలో డిసెంబర్ ద్రవ్య సమీక్షలో ఆర్బీఐ రెపోరేటును మరోసారి పెంచే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. గత నెల ఆరంభంలో జరిగిన సమీక్షలో పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) పెంచిన విషయం తెలిసిందే. దీంతో 5.50 శాతానికి చేరింది. దాదాపు నాలుగేండ్ల తర్వాత ఇదే తొలి పెంపు. ఇక వచ్చే నెలలో 5.75 శాతానికి చేరడం ఖాయమన్న అభిప్రాయాలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీరేట్లూ పెరిగిపోతాయి. ఫలితంగా ఈఎంఐల భారం మరింతగా రుణగ్రహీతలపై పడుతుంది. దీంతో కొత్త రుణాలకు డిమాండ్ తగ్గితే బ్యాంకింగ్, ఆటో, నిర్మాణ, దాని అనుబంధ రంగాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. మొత్తానికి డిసెంబర్ 2-4 మధ్య జరుగనున్న ఆర్బీఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష సమావేశానికి ముందు వచ్చిన ఈ రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాలు.. దేశ ఆర్థిక ప్రగతిపైనే ప్రభావం చూపేలా ఉన్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికే స్టాక్ మార్కెట్ల ఒడిదుడుకులు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ పతనం, కృత్రిమ మేధస్సు (ఏఐ) దెబ్బకు ఊడిపోతున్న ఉద్యోగాలు.. దేశ ఎకానమీని ఇరకాటంలో పెడుతున్నాయి మరి. తెలంగాణలో ధరల దెబ్బకు సామాన్యులు కుదేలవుతున్నారు. జాతీయ ద్రవ్యోల్బణం గణాంకాలను మించి రాష్ట్ర ద్రవ్యోల్బణం గణాంకాలు నమోదవుతున్నాయి మరి. గత నెల అక్టోబర్‌లోనూ తెలంగాణ రిటైల్ ద్రవ్యోల్బణం భారీగా రికార్డైంది. ఏకంగా 7.26 శాతంగా తేలింది. ఇదే సమయంలో జాతీయంగా 6.09 శాతంగా ఉండటం గమనార్హం. నిజానికి ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా తెలంగాణలో నమోదైన ద్రవ్యోల్బణం గణాంకాలే రాష్ట్రాలవారీగా చూసినైట్టెతే టాప్‌లో ఉంటుండటం కలవరపెడుతున్నదిప్పుడు. ముఖ్యంగా ఆహారోత్పత్తుల ధరలు విజృంభిస్తున్నాయి. ఫలితంగా సామాన్య, సగటు మధ్య తరగతి కుటుంబాల వంటింటి బడ్జెట్ తలకిందులైపోతున్నది. దాదాపు అన్ని కూరగాయల రేట్లు కిలో రూ.80-120 స్థాయిలో ఉంటున్నాయి. పప్పు ధాన్యాలు, వంట నూనెలు, ఇతర ఆహారోత్పత్తుల పరిస్థితీ ఇలాగే ఉన్నది. దీంతో ధరల అదుపులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

గొడ్రాలంటూ వేధిస్తున్న భర్తను హతమార్చిన భార్య..



బెంగళూరు : గొడ్రాలని రోజూ వేధిస్తున్న ఓ భర్తను అతడి భార్య నరికేసింది. తీవ్రంగా గాయపడిన ఆ భర్త మరణించాడు. బెంగళూరులో జరిగిందీ ఘటన. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆ నగరంలోని కెంపేగౌడనగర్‌లో రాజశేఖర్, మాలాశ్రీ కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు. వీరికి వివాహమై ఏళ్లు గడుస్తున్నా సంతానం కలగలేదు. ఈ విషయంలో దంపతులిద్దరూ అసంతృప్తితో ఉన్నారు. మరోవైపు మద్యానికి బానిసైన రాజశేఖర్ ప్రతిరోజూ తాగి ఇంటికి వచ్చేవాడు. భార్యను గొడ్రాలని తిడుతూ వేధించేవాడు. దీంతో రాజశేఖర్, మాలాశ్రీ మధ్య గొడవలు జరిగేవి. గత బుధవారం కూడా ఇదే తరహా ఘటన చోటుచేసుకుంది. మద్యం తాగి వచ్చిన భర్త.. భార్యను గొడ్రాలంటూ వేధించడం మొదలుపెట్టాడు. మెల్లగా ఇద్దరి మధ్య మాటామాటా పెరిగింది. ఈ క్రమంలో వంటగది నుంచి కత్తి తీసుకువచ్చిన మాలాశ్రీ.. రాజశేఖర్‌పై దాడి చేసింది. ఆగ్రహంలో ఇష్టానుసారం నరికేసింది.

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్ర గాయాలతో ఉన్న రాజశేఖర్‌ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అతడు మరణించాడని వైద్యులు వెల్లడించారు. నిందితురాలు మాలాశ్రీని పోలీసులు అదుపులోకి తీసుకుని, దర్యాప్తు చేపట్టారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

కృష్ణసాగర్‌లో కేంద్ర ప్రభుత్వ ఆర్థిక పథకాలపై అవగాహన



బూర్గంపహాడ్, నవంబర్ 13 : కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల సంపూర్ణత ప్రచార కార్యక్రమంలో భాగంగా కృష్ణసాగర్ పంచాయతీ పరిధిలో సర్పంచ్ తాటి వాణి ఆధ్వర్యంలో ప్రజలకు వివిధ ఆర్థిక పథకాలపై అవగాహన కల్పించారు. డిసెంబర్ 31వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఆర్థిక సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రధానమంత్రి జనధన్ యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన లబ్ధిదారులకుబ్యాంకింగ్ బీమా, పెన్షన్ సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలు అర్హత మేరకు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్యా మోహనరావు, బ్యాంకు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో వేధింపులు..
ఎస్సై శిక్షణ పొందుతున్న యువతి ఆత్మహత్య

18 పేజీల సూసైడ్ నోట్‌లో స్నేహితుడు అనిల్‌తో పాటు స్నేహితురాలు అతని కుటుంబ సభ్యులపై ఆరోపణలు.. నిందితులను అరెస్టు చేయాలని విద్యార్థి సంఘాల ధర్నా

మహబూబాబాద్: నవంబర్ 13: ప్రేమ పేరుతో మోసం, కులం పేరుతో దూషణలు, పెళ్లికి నిరాకరణతో మనస్తాపానికి గురైన ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మహబూబాబాద్ జిల్లాలో కలకలం రేపింది. మహబూబాబాద్ మండలం నడివాడ గ్రామానికి చెందిననుస్మిత (25) శుక్రవారం బలవన్మరణానికి పాల్పడింది. ప్రస్తుతం మహబూబాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో ఆమె ఎస్సై శిక్షణ పొందుతున్నట్లు సమాచారం. సుస్మిత రాసినట్లు చెబుతున్న 18 పేజీల సూసైడ్ నోట్‌లో అనిల్ అనే వ్యక్తితో పరిచయం, ప్రేమ వ్యవహారం, అనంతరం చోటుచేసుకున్న పరిణామాలను వివరించినట్లు తెలుస్తోంది. అనిల్‌తో ప్రేమలో ఉన్న సమయంలో గర్భం దాల్చినట్లు, గర్భం తొలగించుకునేందుకు స్లీపింగ్ పిల్స్ ఉపయోగించేలా చేశాడని ఆమె ఆరోపించినట్లు సూసైడ్ నోట్‌లో పేర్కొన్నట్లు సమాచారం. అంతేకాకుండా, అనిల్ తనను కులం పేరుతో దూషిస్తూ, అనభ్య పదజాలంతో తిట్టేవాడని, మానసికంగా వేధించేవాడని సూసైడ్ నోట్‌లో వెల్లడించినట్లు తెలుస్తోంది. ప్రేమించే సమయంలో గుర్తుకురాని కులం, గర్భం దాల్చడానికిపెళ్లి విషయానికి వచ్చేసరికి అడ్డంకిగా మారిందని ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. తనను పెళ్లి చేసుకునే ఉద్దేశం లేదని అనిల్ చెప్పినట్లు, గర్భధారణకు సంబంధించిన పరిణామాల నుంచి చివరి వరకు తనకు తీవ్ర మానసిక వేదన కలిగించాడని ఆమె ఆరోపించినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో అనిల్‌తో పాటు అతని స్నేహితురాలు నవ్యశ్రీ, అనిల్ తల్లిదండ్రుల పాత్రపైనా విచారణ జరిపి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సుస్మిత తన సూసైడ్ నోట్‌లో కోరినట్లు సమాచారం. నిందితులను అరెస్టు చేయాలంటూ విద్యార్థి సంఘాల ఆందోళన:



సుస్మిత మరణవార్త తెలియడంతో విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆమెకు న్యాయం చేయాలని, సూసైడ్ నోట్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక అండర్ బ్రిడ్జి వద్ద సుమారు రెండు గంటల పాటు ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆందోళనకారులు నిందితులను అరెస్టు చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించారు. ఆందోళనకారులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. సుస్మిత మరణానికి దారితీసిన పరిస్థితులు, సూసైడ్ నోట్‌లో పేర్కొన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

జ్యుయలరీ షాపు గోడకు కన్నం వేసి..

రూ.10 కోట్ల విలువైన బంగారం, వజ్రాల ఆభరణాలు చోరీ

భోపాల్: దొంగలు ఒక జ్యుయలరీ షాపు గోడకు కన్నం వేశారు. గ్యాస్ కట్టర్‌తో సేఫ్‌లను కట్ చేశారు. రూ. 10 కోట్ల విలువైన బంగారు, వజ్రాల ఆభరణాలను చోరీ చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని కట్నీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గురువారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో కొందరు దొంగలు కట్నీ నగరంలోని కృష్ణ జ్యువెలర్స్ షోరూమ్ వెనుక గోడకు రంధ్రం చేశారు. గ్యాస్ సిలిండర్, గ్యాస్ కట్టర్, ఇతర పరికరాలతో లోపలకు ప్రవేశించారు. బంగారు, వజ్రాల ఆభరణాలు భద్రపరిచే సేఫ్‌లను కట్ చేసి తెరిచారు. రూ.10 కోట్లకు పైగా విలువైన బంగారం, వజ్రాల నగలను ఎత్తుకెళ్లారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ జ్యుయలరీ షోరూమ్‌కు చేరుకుని పరిశీలించారు. ఆ షోరూమ్ నుంచి 265 వేలిముద్రలను సేకరించారు. కొంత దూరంలో దొంగలు వదిలేసిన గ్యాస్ కట్టర్, ఆక్సిజన్ సిలిండర్, ఎల్పీజీ సిలిండర్, స్క్రూడ్రైవర్లు, స్పానర్లు, కొన్ని దుస్తులు, ఖాళీ వాటర్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ జ్యుయలరీ షాప్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఆరు మందికిపైగా వ్యక్తులు ఈ చోరీలో పాల్గొన్నట్లు అనుమానిస్తున్నారు. నిందితులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. మరోవైపు ఈ జ్యుయలరీ షాప్‌ను జూన్‌లో ప్రారంభించినట్లు యజమాని తెలిపారు. దీపావళి పండుగ నేపథ్యంలో మామూలు కన్నా ఎక్కువ ఆభరణాలను అందులో ఉంచినట్లు చెప్పారు. అయితే షోరూమ్‌లో ఉన్న ఆభరణాలన్నింటికీ బీమా ఉన్నదని నగల షాపు యజమాని వివరించారు. ఆ షోరూమ్‌లోని సీసీటీవీలో రికార్డైన చోరీ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.


రేకొండ ఆలయ నిర్మాణానికి భూమి పూజ

చిగురుమామిడి, నవంబర్ 13 : చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామంలో స్వయంభూగా వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే, ఆలయ గౌరవ అధ్యక్షుడు చాడ వెంకటరెడ్డి, ఆలయ చైర్మన్ కొలిపాక వేణు, సర్పంచ్ అల్లెపు సంపత్, పాలకవర్గ సభ్యులు భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణం కోసం గ్రామానికి చెందిన దాతలు ఎంతోమంది సహకారం అందించారని, ప్రభుత్వ నిధులతో ఆలయ నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. ఆధ్యాత్మిక కేంద్రంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని తీర్చిదిద్దుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం దాతలకు జ్ఞాపికలను అందజేశారు.



అమెరికాలో ఇళ్ల అమ్మకాలు డౌన్..

16 ఏళ్ల కనిష్టానికి విక్రయాలు.. ధరలు మాత్రం పైపైకే!



- అక్టోబర్‌లో 5.5% మేర తగ్గిన విక్రయాలు
- అమ్మకాలు తగ్గినా ఆగని ధరల పెరుగుదల..
- వరుసగా 40వ నెలలోనూ పైపైకే
- 2000 సంవత్సరం తర్వాత గరిష్ఠ స్థాయికి చేరిన మార్ట్‌గేజ్ వడ్డీ రేట్లే ప్రధాన కారణం
- వడ్డీ రేట్లు తగ్గితే డిమాండ్ భారీగా పుంజుకుంటుందని నిపుణుల అంచనా

అమెరికా: అమెరికాలో గృహ విక్రయ రంగం తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. మార్ట్‌గేజ్ వడ్డీ రేట్లు రికార్డు స్థాయిలో పెరగడంతో ఇళ్ల అమ్మకాలు గత 16 ఏళ్లలో ఎన్నడూ లేనంత కనిష్ట స్థాయికి పడిపోయాయి. అయితే, అమ్మకాలు భారీగా తగ్గినప్పటికీ, ఇళ్ల ధరలు మాత్రం పైపైకే వెళ్తుండటం గమనార్హం. ఈ వింత పరిస్థితి కొనుగోలుదారులను తీవ్ర గందరగోళానికి గురిచేస్తోంది. నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్ (ఎన్ఏఆర్) గురువారం విడుదల చేసిన నివేదిక ప్రకారం.. అక్టోబర్‌లో పాత ఇళ్ల అమ్మకాలు సెప్టెంబర్‌తో పోలిస్తే 5.5% తగ్గి, వార్షిక రేటు 3.75 మిలియన్లకు పడిపోయాయి. గత ఏడాది అక్టోబర్‌తో పోలిస్తే ఇది 8.8% తక్కువ. 2010 ఆగస్టు తర్వాత ఇదే అత్యంత తక్కువ అమ్మకాల రేటు కావడం గమనార్హం. ఒకవైపు అమ్మకాలు పడిపోతున్నా, మరోవైపు ధరలు తగ్గకపోవడం మార్కెట్‌లో నెలకొన్న విచిత్ర పరిస్థితిని తెలియజేస్తోంది. దేశవ్యాప్తంగా ఇళ్ల సగటు ధర గత ఏడాదితో పోలిస్తే 0.4% పెరిగి 416,700 డాలర్లకు చేరింది. ఇలా ధరలు పెరగడం ఇది వరుసగా 40వ నెల. ఈ పరిస్థితిపై ఎన్ఏఆర్ చీఫ్ ఎకానమిస్ట్ లారెన్స్ యున్ స్పందిస్తూ.. "2000 సంవత్సరం తర్వాత మార్ట్‌గేజ్ వడ్డీ రేట్లు ఈ స్థాయిలో పెరగడం ఇదే మొదటిసారి. అందుకే ఇల్లు కొనడం చాలా కష్టంగా మారింది. ఫలితంగా, అమ్మకాలు దశాబ్దకాలంలో కనిష్ట స్థాయికి చేరాయి" అని వివరించారు. దేశంలోని మిడ్‌వెస్ట్, సౌత్, వెస్ట్ ప్రాంతాల్లో అమ్మకాలు క్షీణించగా, నార్త్ ఈస్ట్‌లో స్థిరంగా ఉన్నాయి. అమ్మకాలు మందగించడంతో మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఇళ్ల సంఖ్య (ఇన్వెంటరీ) పెరిగింది. ప్రస్తుతం 1.59 మిలియన్ల ఇళ్లు అమ్మకానికి ఉన్నాయి. ఇది 5.1 నెలల సప్లైకి సమానం. అయితే, సప్లై పెరిగినప్పటికీ ధరలు తగ్గకపోవడానికి బలమైన కారణం ఉందని నిపుణులు అంటున్నారు. ఇప్పటికే ఇళ్లు ఉన్న యజమానులు ఆర్థికంగా బలంగా ఉన్నారని, ఆస్తుల విలువ పెరగడంతో వారు తక్కువ ధరలకు అమ్మడానికి ఇష్టపడటం లేదని లారెన్స్ యున్ తెలిపారు. మొత్తం లావాదేవీలలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా అమ్మిన ఇళ్లు కేవలం 2% మాత్రమే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మార్ట్‌గేజ్ వడ్డీ రేట్లు తగ్గితే, ఇల్లు కొనాలని వేచి చూస్తున్న వారి నుంచి భారీ డిమాండ్ (పెంట్-అప్ డిమాండ్) పుంజుకునే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. ప్రస్తుతం మాత్రం అధిక ధరలు, వడ్డీ రేట్ల కారణంగా కొనుగోలు శక్తి అన్ని ప్రాంతాల్లోనూ గణనీయంగా తగ్గిందని అన్నారు.

హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల కొరడా..

7 కేఫ్‌సీ, 2 డొమినోస్ ఔట్‌లెట్ల లైసెన్స్‌లు రద్దు!

- తనిఖీల్లో అపరిశుభ్రత, బొద్దింకలు, ఎలుకల వ్యర్థాలు గుర్తింపు
- వాడిన నూనెను శుద్ధి చేసేందుకు ప్రమాదకర రసాయనాల వినియోగం
- స్విగ్గీ, జొమాటోల నుంచి ఈ ఔట్‌లెట్లను తొలగించాలని ఆదేశాలు
- నగరవ్యాప్తంగా 26 ఔట్‌లెట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



హైదరాబాద్: హైదరాబాద్‌లోని పలు ప్రముఖ ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలపై 'తెలంగాణ స్టేట్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్' అధికారులు కొరడా ఝళిపించారు. అపరిశుభ్రత, నాణ్యతా లోపాలు తీవ్రస్థాయిలో ఉన్నాయని తేల్చిన అధికారులు.. నగరంలోని ఏడు కేఫ్‌సీ, రెండు డొమినోస్ పిజ్జా ఔట్‌లెట్ల ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) లైసెన్స్‌లను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. నిన్న ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసులతో కూడిన 13 బృందాలు నగరవ్యాప్తంగా ఈ రెండు సంస్థలకు చెందిన 26 ఔట్‌లెట్లలో ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో అధికారులు షాకింగ్ విషయాలను గుర్తించారు. వంటగదులు, స్టోరేజ్ ఏరియాల్లో బొద్దింకలు, ఈగలు విపరీతంగా ఉండటం, ఎలుకల వ్యర్థాలు, గడువు ముగిసిన ఆహార పదార్థాలు, గోడలపై ఫంగస్, జిడ్డు పట్టిన వంటసామగ్రి, పరికరాలు, దుర్వాసన వంటి పలు తీవ్రమైన లోపాలను కనుగొన్నారు. ముఖ్యంగా వాడిన వంట నూనెను మళ్లీ వినియోగించేందుకు దాన్ని శుద్ధి చేయడానికి 'సింథటిక్ మెగ్నీషియం సిలికేట్' అనే రసాయనాన్ని అక్రమంగా వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీల్లో భాగంగా సుమారు 52 కిలోల ఈ రసాయనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కల్తీ జరిగిందనే అనుమానంతో 20 ఆహార నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపారు. లైసెన్స్‌లు రద్దయిన వాటిలో మదీనగూడ-మియాపూర్, సింధి కాలనీ, చార్మినార్, మూసారాంబాగ్, బంజారాహిల్స్, హైటెక్ సిటీలోని శిల్పకళా వేదిక, మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్‌లోని కేఫ్‌సీ శాఖలు ఉన్నాయి. అలాగే, కొండాపూర్‌లోని శరత్ సిటీ మాల్, మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్‌లోని డొమినోస్ ఔట్‌లెట్ల లైసెన్స్‌లను కూడా సస్పెండ్ చేశారు. ఈ ఔట్‌లెట్లను తక్షణమే మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. లైసెన్స్‌లు పునరుద్ధరించే వరకు ఈ తొమ్మిది ఔట్‌లెట్ల వివరాలను స్విగ్గీ, జొమాటో వంటి ఆన్‌లైన్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని కూడా అధికారులు కోరనున్నారు. ఇవి కాకుండా, మరో ఎనిమిది ఔట్‌లెట్లకు (నాలుగు కేఫ్‌సీ, నాలుగు డొమినోస్) ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. తీవ్రమైన ఉల్లంఘనలకు పాల్పడిన మరో ఐదు ఔట్‌లెట్లకు షోకాజ్ నోటీసులు పంపి, జరిమానాలతో సహా తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు.

ప్రపంచవ్యాప్తంగా నిలిచిపోయిన మైక్రోసాఫ్ట్ సేవలు..

లక్షలాది మంది యూజర్లకు చుక్కలు!

- ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్ సేవలకు తీవ్ర అంతరాయం
- ఔట్‌లుక్, టీమ్స్ యాప్స్‌పై ఎక్కువగా పడిన ప్రభావం
- లక్షలాది మంది యూజర్లు ఈమెయిల్స్ యాక్సెస్ చేయలేక ఇబ్బందులు
- సర్వర్లు విఫలం కావడమే కారణమని నిర్ధారించిన మైక్రోసాఫ్ట్
- సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపిన కంపెనీ



ఢిల్లీ,: టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర అంతరాయం కలిగింది. ముఖ్యంగా ఈమెయిల్ సర్వీస్ అయిన ఔట్‌లుక్‌తో పాటు టీమ్స్ యాప్‌లో సమస్యలు తలెత్తడంతో లక్షలాది మంది యూజర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గంటల తరబడి ఈమెయిళ్లు పంపడం, స్వీకరించడం సాధ్యపడలేదని, ఇన్‌బాక్స్‌లు లోడ్ కాలేదని అనేకమంది ఫిర్యాదు చేశారు. ఔటేజ్ ట్రాకర్ అయిన డౌన్‌డెటెక్టర్ ప్రకారం, గురువారం ఒక్కసారిగా సుమారు 1.30 లక్షల మంది యూజర్లు ఔట్‌లుక్‌లో సమస్యలు ఉన్నట్లు రిపోర్ట్ చేశారు. కేవలం ఔట్‌లుక్ మాత్రమే కాకుండా, మైక్రోసాఫ్ట్ వర్క్‌ప్లేస్ మెసేజింగ్ యాప్ 'టీమ్స్', ఏఐ అసిస్టెంట్ 'కో-పైలట్', మైక్రోసాఫ్ట్ 365 సూట్‌లోని ఇతర సేవల్లోనూ అంతరాయం ఏర్పడినట్లు వేలాది మంది ఫిర్యాదు చేశారు. ఈ పరిణామంతో ప్రపంచవ్యాప్తంగా ఆఫీసు పనులు, ఇతర కమ్యూనికేషన్లకు తీవ్ర ఆటంకం కలిగింది. ఈ అంతరాయంపై మైక్రోసాఫ్ట్ స్పందించింది. అమెరికాలోని యూజర్లు ఎక్స్ఛేంజ్ ఆన్‌లైన్ మెయిల్‌బాక్స్‌లను యాక్సెస్ చేయడంలో ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. తమ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లోని ఒక భాగంపై అసాధారణంగా లోడ్ పెరిగిందని, దీనివల్లే కనెక్టివిటీ సమస్యలు తలెత్తాయని తొలుత భావించింది. అయితే, ఆ తర్వాత అసలు కారణాన్ని గుర్తించింది. ఆటోమేటెడ్ తనిఖీల సమయంలో కొన్ని సర్వర్లు విఫలం కావడం వల్ల అవి అనూహ్యంగా అందుబాటులో లేకుండా పోయాయని, ఇదే సమస్యకు మూలమని నిర్ధారించింది. ఈ వైఫల్యానికి దారితీసిన పూర్తి సాంకేతిక కారణాలను వెల్లడించనప్పటికీ, సమస్యను పరిష్కరించేందుకు ఒక ఫిక్స్‌ను పరీక్షిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ తెలిపింది. "ప్రభావాన్ని తగ్గించడానికి సాధ్యమైన అన్ని మార్గాల్లో దూకుడుగా ప్రయత్నిస్తున్నాం" అని మైక్రోసాఫ్ట్ 365 స్టేటస్ ఖాతా 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) లో పోస్ట్ చేసింది. కాగా, ఉత్తర అమెరికాలో టీమ్స్‌కు సంబంధించిన సమస్యలను పునరుద్ధరించామని కంపెనీ అంతకుముందు ప్రకటించినా, కొంతమంది యూజర్లకు కనెక్టివిటీ సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయని ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి.

తెలంగాణలో మరో కొత్త జిల్లా

హైదరాబాద్, : తెలంగాణ ఏర్పాటయ్యే నాటికి రాష్ట్రంలో 10 జిల్లాలు ఉండగా.. కేసీఆర్ ప్రభుత్వం జిల్లాల సంఖ్యను 33కి పెంచింది. త్వరలోనే మరో కొత్త జిల్లా ఏర్పాటు కానుందనే ప్రచారం మొదలైంది. హైదరాబాద్ శివార్లలో ఫ్యూచర్ సిటీ పేరిట కొత్త నగరాన్ని నిర్మిస్తోన్న రేవంత్ రెడ్డి సర్కారు.. ఆ ప్రాంతం మొత్తాన్ని ఒక జిల్లాగా ఏర్పాటు చేసే అవకాశం ఉందని సమాచారం. ఈ విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందాయని మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి పేరును జిల్లాకు పెట్టే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. రేవంత్ రెడ్డి భార్యకు జైపాల్ రెడ్డి పెదనాన్న అవుతారనే సంగతి తెలిసిందే. హైదరాబాద్ శివార్లలోని హయత్ నగర్ ప్రాంతంతోపాటు ఇబ్రహీంపట్నం, షాద్ నగర్, మహేశ్వరం, కల్వకుర్తి, దేవరకొండ నియోజకవర్గాలు ఈ ప్రతిపాదిత జిల్లాలో ఉండొచ్చని రెవెన్యూ వర్గాల్లో చర్చ నడుస్తోంది. జైపాల్ రెడ్డి స్వగ్రామమైన మాడ్గుల కల్వకుర్తి నియోజకవర్గంలోనే ఉంది. దీంతో ఈ జిల్లాకు ఆయన పేరు పెడితే బాగుందని భావిస్తున్నట్లు సమాచారం. అయితే కొత్త జిల్లా ఏర్పాటు విషయమై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. ఫ్యూచర్ సిటీ డెవల్‌మెంట్ అథారిటీ పరిధిలో 56 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. మహేశ్వరం మండలంలోని 28 గ్రామాలు, కందుకూరు మండలంలోని 9 గ్రామాలను దీని పరిధిలోకి చేర్చాలని రేవంత్ సర్కారు నిర్ణయించింది. జనాభా లెక్కల సేకరణ వల్ల 2027 మార్చి వరకు పరిపాలన సరిహద్దులు మార్చడం కుదరదు. అందుకే జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లను మార్చాలని ఇప్పటికే వచ్చిన వినతులను కూడా ఈ గడువు ముగిసిన తర్వాతే జ్యూడిషియల్ కమిషన్‌కు పంపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇంతకు ముందే వెల్లడించారు. కాబట్టి 2027 మార్చి తర్వాతే కొత్త జిల్లా ఏర్పాటు విషయమై ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ కొత్త జిల్లా ఏర్పాటైనప్పటికీ.. జిల్లాల సంఖ్య పెరిగే అవకాశం లేదు. కేసీఆర్ సర్కారు కొత్త జిల్లాల ఏర్పాటు విషయంలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించలేదని.. స్థానిక డిమాండ్లకు అనుగుణంగా జిల్లాలను ప్రకటించిందనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో రేవంత్ సర్కారు సిరిసిల్ల, జనగామ, భూపాలపల్లి, ములుగు లాంటి చిన్న చిన్న జిల్లాల్లో కొన్నింటిని పొరుగు జిల్లాల్లో కలిపే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. హైదరాబాద్ నగరంలో గతంలో 3 పోలీస్ కమిషనరేట్లు ఉండగా.. రేవంత్ సర్కారు వాటిని నాలుగు కమిషనరేట్లుగా మార్చింది. ఈ నాలుగు కమిషనరేట్లను నాలుగు జిల్లాలుగా గుర్తించే ఆలోచనలో కూడా ప్రభుత్వం ఉందని ప్రచారం జరుగుతోంది.

రోడ్లపై మృత్యురాశులు...

నిజామాబాద్,: తెలంగాణలో రైతులు పంటలు రోడ్లపై వేస్తున్నందున ప్రయాణికులకు ప్రమాదకరంగా మారుతున్నాయి. రైతులు తమ పంటలను కాపాడటానికి చుట్టూ కంకరలు వేస్తున్నారు. అయితే, ఈ ఆచారం రోడ్లను ప్రమాదకరంగా మార్చుతోంది. పంటలను ఎండబెట్టడానికి సరైన సౌకర్యాలు లేకపోవడం రైతుల సమస్యగా మారింది. ఈ ప్రమాదాల వల్ల సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం పై ఆందోళన పెరుగుతోంది. వరి మరియు మక్కా పంటల కోత మొదలైంది. ప్రధాన మరియు గ్రామీణ రోడ్లు పంటలతో అడ్డుకట్టగా మారుతున్నాయి. రైతులు తమ పంటలను కాపాడటానికి పెద్ద కంకరలను ఉపయోగిస్తున్నారు. అయితే, రాత్రి లేదా పొగమంచులో ఈ కంకరలు కనబడడం లేదు, ఇది ప్రమాదాలకు దారితీస్తోంది. గత సంవత్సరం వరంగల్ జిల్లాలో 38 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. ఈ ప్రమాదాల్లో చాలా మంది స్పాట్‌లోనే మరణించారు. కొంతమంది తీవ్రంగా గాయపడ్డారు మరియు అంగవైకల్యం చెందారు. వరంగల్-ఇయనవోలు రోడ్డులో వెంకట రెడ్డి మరియు చిన్న యాకుబ్ అనే ఇద్దరు మిత్రులు ఒక ప్రమాదంలో మరణించారు. ఈ సంఘటన స్థానిక ప్రజలను వెంటాడుతోంది. రైతులు ప్రభుత్వ మద్దతు లేకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎండబెట్టడానికి సరైన సౌకర్యాలు లేవు. రైతులు తమ పంటలను త్వరగా ఎండబెట్టడానికి రోడ్లనే ఒకే ఒక సౌకర్యంగా భావిస్తున్నారు. ప్రభుత్వాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. పంటలు తేమ కారణంగా ఆలస్యం కాకుండా కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత పోలీసులు మరియు అధికారులు రోడ్లపై పంటలు ఉంచడం పై హెచ్చరికలు జారీ చేస్తున్నారు. 'అలైవ్ - అరివ్' వంటి అవగాహన సెమినార్లు నిర్వహించబడుతున్నాయి. రైతులు హెచ్చరికలు మరియు నియమాలను జారీ చేయడం మాత్రమే ఈ సమస్యను పరిష్కరించదు అని నమ్ముతున్నారు., ఉపాధి హామీ పథకాలు లేదా ఇతర నిధుల ద్వారా. రైతులు తమ పంటలను త్వరగా ఎండబెట్టడానికి సబ్సిడీ పరికరాలు మరియు కవర్లు అవసరం. పంటల కోత సీజన్‌కు ముందు కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయాలి. పంటలు ఎండిన తర్వాత మిల్లులకు వెంటనే తరలించాలి. అధికారులు రోడ్ల వద్ద స్పష్టమైన హెచ్చరిక సంకేతాలు మరియు ప్రతిబింబిత స్టిక్కర్లు ఏర్పాటు చేయాలి. రైతుల కష్టాలు వృథా కాకూడదు మరియు ప్రయాణికుల ప్రాణాలు ప్రమాదంలో పడకూడదు. ప్రాణాలను కాపాడటానికి అధికారుల నుండి వ్యావహారిక చర్యలు తీసుకోవాల్సిన అత్యవసర అవసరం ఉంది. ఈ వ్యాసం తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను హైలైట్ చేస్తుంది. పంటలను ఎండబెట్టడానికి సరైన మౌలిక సదుపాయాల లోపం ఒక ముఖ్యమైన సమస్యగా ఉంది. ప్రమాదాలను నివారించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రైతులు ప్రభుత్వ నుండి మెరుగైన మద్దతు మరియు సౌకర్యాలను కోరుతున్నారు. ఈ వ్యాసం రోడ్డు ప్రమాదాల కారణంగా రైతుల భద్రత మరియు జీవనోపాధి పై ఉన్న ఆందోళనలను చర్చిస్తుంది. వ్యవసాయ పద్ధతుల సంబంధిత రోడ్డు భద్రతపై ఈ వ్యాసం దృష్టి సారిస్తుంది. సంఘటనలపై సమాజంపై ఉన్న భావోద్వేగ ప్రభావాన్ని కూడా ఈ వ్యాసం ప్రస్తావిస్తుంది. రైతులు భవిష్యత్తు ప్రమాదాలను నివారించడానికి వరిష్కారాలను కోరుతున్నారు. రైతుల అవసరాలను పరిష్కరించడం ఎంత ముఖ్యమో ఈ వ్యాసం పునరుద్ఘాటిస్తుంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి సహకార దృక్పథం అవసరమని ఈ వ్యాసం సూచిస్తుంది. అధికారుల నుండి తక్షణ చర్య కోసం ఈ వ్యాసం చివర్లో విజ్ఞప్తి ఉంది.

రూ.3.50 లక్షలకే ఇందిరమ్మ టవర్స్ ఫ్లాట్..

తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రక్రియ



- తెలంగాణలోని ఐదు ప్రధాన పట్టణాల్లో 2,400 ఇందిరమ్మ ఫ్లాట్ల నిర్మాణం
- రూ.5 లక్షల ప్రభుత్వ సబ్సిడీతో కేవలం రూ.3.50 లక్షలకే 512 చదరపు అడుగుల ఫ్లాట్
- డిసెంబర్ 5 వరకు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం
- వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపు ఉన్నవారికే దరఖాస్తు చేసుకునే అర్హత
- లాటరీ పద్ధతి ద్వారా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని హౌసింగ్ బోర్డు స్పష్టీకరణ

తెలంగాణ ప్రభుత్వం పట్టణ పేదలకు తీపి కబురు అందించింది. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) వెలుపల ఉన్న ఐదు ప్రధాన నగరాల్లో 'ఇందిరమ్మ ఇండ్లు టవర్స్' పథకం కింద మొదటి విడతలో 2,400 ఫ్లాట్ల నిర్మాణానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు డిమాండ్ సర్వే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పథకం ద్వారా ఒక్కో అర్హత కలిగిన కుటుంబానికి రూ.5 లక్షల సబ్సిడీతో పాటు ఉచితంగా స్థలాన్ని సమకూరుస్తున్నారు. లబ్ధిదారుడి వాటాగా కేవలం రూ.3.50 లక్షలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ పథకం కింద నిజామాబాద్ (నాగారం - ఆర్‌జీకే కాలనీ), వరంగల్ (గొర్రెకుంట), హనుమకొండ (మడికొండ), నల్గొండ (మామిళ్లగూడ), మహబూబ్‌నగర్ (బండమీదిపల్లి)లలో ఒక్కో ప్రాంతంలో 480 చొప్పున ఫ్లాట్లను నిర్మించనున్నారు. జీ+5 లేదా అంతకంటే ఎక్కువ అంతస్తుల్లో నిర్మించే ప్రతి ఫ్లాట్ రిజిస్ట్రబుల్ విస్తీర్ణం 512 చదరపు అడుగులుగా ఉంటుంది. కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షలకు మించని వారు, సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎలాంటి సొంతిల్లు లేదా నివాస స్థలం లేని స్థానికులు మాత్రమే ఈ పథకానికి అర్హులు. లబ్ధిదారుడి వాటా అయిన రూ.3.50 లక్షలను నాలుగు విడతల్లో చెల్లించవచ్చు. తాత్కాలిక కేటాయింపు సమయంలో రూ.1 లక్ష, ఆర్సీసీ నిర్మాణం పూర్తయ్యాక రూ.1 లక్ష, ఫినిషింగ్ దశలో రూ.1 లక్ష, ఫ్లాట్ అప్పగించే సమయంలో మిగిలిన రూ.50 వేలు చెల్లించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం బ్యాంక్ రుణాలు పొందే వెసులుబాటు కూడా కల్పించారు. ఫ్లాట్ కేటాయించిన తర్వాత 10 ఏళ్ల వరకు దానిని విక్రయించడం కానీ, అద్దెకు ఇవ్వడం కానీ చేయకూడదు. అర్హత కలిగిన లబ్ధిదారులు రూ.100 దరఖాస్తు రుసుము, రూ.10,000 ఈఎండీ డిపాజిట్ చెల్లించి మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఫ్లాట్ రానివారికి ఈ ఈఎండీ మొత్తాన్ని వెనక్కి ఇచ్చేస్తారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం లక్కీ డ్రా (లాటరీ), క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా తుది కేటాయింపులు చేపడతారు. దరఖాస్తుల సమర్పణకు డిసెంబర్ 5, 2026 చివరి తేదీ. పూర్తి వివరాలు, సందేహాల కోసం హౌసింగ్ బోర్డు హెల్ప్‌లైన్ నంబర్ 040-24603572 లేదా అధికారిక వెబ్‌సైట్ tghb.telangana.gov.in ను సంప్రదించవచ్చు.

ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ధర్నా, అరెస్ట్

హైదరాబాద్ : సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఆందోళన నిర్వహిస్తుంటే అరెస్టులు చేయడం దారుణమని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వర్సిటీలో తాగునీరు, కరెంట్ సమస్యపై విద్యార్థులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు అక్కడికి చేరుకుని నిరసనకు దిగిన విద్యార్థులను అరెస్ట్ చేసి నల్లకుంట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హాస్టళ్లలో తాగునీరు, కరెంట్ కోతల వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఎల్ నినో కారణం చూపి కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనంతో విద్యార్థిలోకంపై కూడా కోతలు విధిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్టళ్లలో తాగునీరు, కరెంట్ సరఫరా జరిగేలా చూడాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.



ఉపాధి ‘కల్పనే’

భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా పరుగులు పెడుతున్నదని, ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక శక్తిగా అవతరించిందని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిరంతరం ప్రచారం చేసుకుంటున్నది. జీడీపీ వృద్ధి, స్టాక్ మార్కెట్ల రికార్డులు, కార్పొరేట్ సంస్థల లాభాలు, విదేశీ పెట్టుబడుల వెల్లువ అంటూ గొప్పలు చెప్పుకోవడం సరేసరి. కానీ ఈ అభివృద్ధి ఫలాలు సామాన్యులకు, ముఖ్యంగా దేశ యువతకు ఎంతవరకు అందుతున్నాయనే ప్రశ్నకు మాత్రం బీజేపీ నేతల దగ్గర సమాధానం లేదు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) దేశంలో ఉపాధి పరిస్థితిపై వెలువరించిన తాజా నివేదిక ఆందోళనకరమైన దృశ్యాన్ని ఆవిష్కరించింది. సీఎంఐఈ గణాంకాల ప్రకారం సెప్టెంబర్‌లో 4 శాతంగా ఉన్న నిరుద్యోగిత రేటు అక్టోబర్‌లో 4.7 శాతానికి పెరిగింది. దేశంలో ఉపాధి పొందుతున్నవారి సంఖ్య కూడా తగ్గుముఖం పట్టింది. ఉద్యోగిత రేటు సెప్టెంబర్‌లో 39.4 శాతం ఉండగా అక్టోబర్‌లో 39.3 శాతానికి పడిపోయింది. అక్టోబర్‌లో ఉపాధి పొందినవారి సంఖ్య దాదాపు ఐదు లక్షల మేర తగ్గి 44.95 కోట్లకు చేరింది. గ్రామీణ నిరుద్యోగిత 3.4 శాతం నుంచి 4.7 శాతానికి పెరగడం, మహిళల నిరుద్యోగిత 11.7 శాతం నుంచి 12.7 శాతానికి చేరడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఇవి కేవలం గణాంకాలు కావు. ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం నిరీక్షిస్తున్న కోట్లాది మంది యువతీ యువకుల నిరాశకు ప్రతిబింబాలు. 2014 ఎన్నికల ప్రచారంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని బీజేపీ నాయకులు ప్రచారాలతో ఊదరగొట్టారు. అధికారంలోకి వచ్చి 12 ఏండ్లు దాటినా ఆ హామీ ఏమైందన్న ప్రశ్నకు కేంద్రం దగ్గర సమాధానం లేదు. ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలు రాస్తూ, నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తూ, వయోపరిమితి దాటిపోతున్న యువతకు ఈ హామీ ఎండమావిగా మారింది. ఎన్నికల ముందు యువత భవిష్యత్తును తమ ప్రచారానికి ఉపయోగించుకున్న బీజేపీ, అధికారంలోకి వచ్చాక ఉపాధి కల్పన గురించి ఏనాడూ పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ఈ వైఫల్యానికి మరో పెద్ద ఉదాహరణ. 2014 లో అత్యంత ఆర్భాటంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా దేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా మారుస్తామని, తయారీ రంగం వాటాను జీడీపీలో 25 శాతానికి పెంచుతామని, భారీగా ఉద్యోగాలు సృష్టిస్తామని ఊరించారు. విదేశీ కంపెనీలను భారత్‌కు ఆహ్వానించారు. ప్రచార పటాటోపం, భారీ సదస్సులు, పెట్టుబడుల ఒప్పందాలతో దేశమంతా హోరెత్తించారు. కానీ దశాబ్దం దాటిన తర్వాత కూడా తయారీ రంగం వాటా జీడీపీలో 15 నుంచి 17 శాతం మధ్యనే కొట్టుమిట్టాడుతున్నది. భారీగా ఉపాధి కల్పిస్తామని ప్రకటించిన లక్ష్యం పడకేసింది. మేక్ ఇన్ ఇండియా ప్రచారానికి, క్షేత్రస్థాయిలో పరిశ్రమల విస్తరణకు మధ్య అంతరం వెక్కిరిస్తున్నది. ఇక్కడ మరో ప్రమాదకర పరిణామం ఏమిటంటే, ఉపాధి గణాంకాల్లో ఉద్యోగులుగా నమోదవుతున్నవారిలో చాలామంది వాస్తవానికి స్వయం ఉపాధి, వ్యవసాయ పనులు, తాత్కాలిక పనులపై ఆధారపడుతున్నవారే. ఒక కుటుంబానికి చెందిన వ్యక్తి చిన్న వ్యాపారం చేయడం, తక్కువ ఆదాయంతో రోజువారీగా కూలీపని చేసుకోవడం కూడా ఉపాధిగానే లెక్కలోకి వస్తుంది. కానీ సదరు అరకొర ఉపాధి ద్వారా లభించే ఆదాయాలు గౌరవప్రదమైన జీవనానికి సరిపోతున్నాయా? అనేది ప్రశ్న. కార్పొరేట్ సంస్థలకు పన్ను రాయితీలు, ప్రోత్సాహకాలు, భారీ రుణ సదుపాయాలు కల్పించడంలో చూపుతున్న శ్రద్ధలో కొంతైనా యువతకు ఉద్యోగాలు కల్పించడంపై చూపితే దేశ ఆర్థిక ముఖచిత్రం మరోలా ఉండేది. కనీసం ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఒక జాతీయ సమగ్ర ఉపాధి విధానాన్ని ప్రకటించాలి. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు నిర్దిష్ట వ్యవధిలో భర్తీ చేయాలి. మేక్ ఇన్ ఇండియా, పీఎల్ఐ పథకాల కింద వాస్తవం గా ఎన్ని ఉద్యోగాలు సృష్టించారో వెల్లడిస్తూ శ్వేతపత్రం విడుదల చేయాలి. యువతకు ఉద్యోగాలు కల్పించలేని పాలకులు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పుకోవడం ఆత్మవంచనే అవుతుంది.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్



మోపిదేవి: నాగులచవితి సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కుటుంబ సమేతంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం మోపిదేవిలోని శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానంలోని నాగపుట్టలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ – విజయలక్ష్మి దంపతులు, ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్ – సాయి సుప్రియ దంపతులు పాలు పోసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు.

సాయి రెడ్డి పీఆర్‌పీ..గమ్మత్తులు

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మాజీ ఎంపీ వి. విజయసాయిరెడ్డి పరివర్తన రాజనీతి పార్టీ(పీఆర్‌పీ) పేరుతో కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించారు. విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పార్టీ పేరు, జెండా మరియు భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించారు. విజయసాయిరెడ్డి కొత్త పార్టీకి సంబంధించిన ప్రసంగం ఎలా ఉన్నా.. ముఖ్య విశేషాలు మాత్రం చాలా గమ్మత్తుగా ఉన్నాయని అంటున్నారు పరిశీలకులు. పేరు నినాదం. పార్టీ పూర్తి పేరు పరివర్తన రాజనీతి పార్టీ కాగా, “దేశం కోసం, ధర్మం కోసం” అనే నినాదంతో దీనిని ఏర్పాటు చేశారు. గతంలో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీకి ఉన్న ‘పీఆర్‌పీ’ సంక్షిప్త నామాన్నే తన కొత్త పార్టీకి ఎంచుకోవడం విశేషం. అంతేకాదు.. నాడు చిరు.. కూడా ఇలానే సామాజిక న్యాయం పేరుతోనే రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడం గమనార్హం. జెండా ఆకృతి. పార్టీ జెండాను తెలుపు, కాషాయ రంగుల కలయికతో రూపొందించారు. జెండా మధ్యలో బంగారు వర్ణపు ధర్మచక్రం గుర్తును ఉంచారు. ఇది పూర్తిగా కేంద్రంలోని బీజేపీ అనుసరించే కాషాయ జెండాను పోలి ఉందన్న మిమ్స్ పడుతున్నాయి. సాయిరెడ్డి కూడా టీడీపీ, వైసీపీలపైనే విమర్శలు గుప్పించారు తప్ప.. ఎక్కడా జాతీయ పార్టీలను కార్నర్ చేయకపోవడం గమనార్హం. 2029 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని మొత్తం 175 స్థానాల్లోనూ తమ పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని సాయిరెడ్డి స్పష్టం చేశారు. ఏ ఇతర పార్టీకి ‘బీ టీమ్’గా ఉండబోమని తేల్చిచెప్పారు. అయితే.. కొత్తగా పుట్టిన పార్టీకి రెండేళ్లలోనే అంత శక్తిసామర్థ్యాలు ఉన్నాయా? అనేది కీలకం. రాష్ట్రంలో రెండు కుటుంబాల రాజకీయ ఆధిపత్యానికి చరమగీతం పాడటమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కానీ, సాయిరెడ్డి కుటుంబం నుంచి పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొనడం గమనార్హం. యువతకు 66% ప్రాధాన్యత. సామాజిక న్యాయమే లక్ష్యంగా కుల, మత భేదాలకు అతీతంగా యువతకు రాజకీయాల్లో 66 శాతం అవకాశాలు, టికెట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అంతేకాదు.. మెంటార్‌గా మాత్రమే బాధ్యతలు తీసుకుంటానని, తనకు ముఖ్యమంత్రి పదవిపై ఎలాంటి ఆశ లేదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. పార్టీకి తాను కేవలం ఒక కన్వీనర్ లేదా మెంటార్‌గా మాత్రమే వ్యవహరిస్తూ, సమర్థులైన యువతను నాయకులుగా తీర్చిదిద్దుతానని చెప్పారు. రాష్ట్రంలోని దేవాలయాల పాలక మండళ్లు రాజకీయ నిరుద్యోగులకు ఆవాస కేంద్రాలుగా మారాయని ఆయన విమర్శించారు.

దేవుడిపై నిజమైన భక్తి, విశ్వాసం ఉన్నవారికే ఆలయ కమిటీల్లో స్థానం కల్పించాలని, మతపరమైన అంశాలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోకూడదని అభిప్రాయపడ్డారు. తద్వారా ఆయన బీజేపీ అజెండాను అనుసరిస్తారా? అని నెటిజన్లు కామెంట్లు చేయడం గమనార్హం. వైసీపీ కార్యకర్తలకు ఆహ్వానం. ప్రజలకు సేవ చేయాలనే నిజమైన ఆసక్తి ఉన్న వైసీపీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి, పరివర్తన రాజనీతి పార్టీలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. అంతేకాదు.. వైసీపీలో ఉండి ఎలాంటి గుర్తింపు లేకుండా పోయిన వారికి తాను గుర్తింపు ఇస్తానని కూడా ప్రకటించడం గమనార్హం. తద్వారా.. ఆయన వైసీపీకి గేలం వేసినట్టే కనిపిస్తోంది.

పక్క చూపులు చూస్తున్న టీవీకే ఎమ్మెల్యేలు



చెన్నై, : తమిళనాడులో తమిళగ వెట్రి కళగం ప్రభుత్వం కొలువుదీరి సరిగ్గా ఆరు నెలలు పూర్తయిన తరుణంలో, ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ అధ్యక్షతన చెన్నై సమీపంలోని పనైయూర్ వేదికగా ఎమ్మెల్యేల అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వాన్ని నూతన ప్రమాణాలతో నడిపిస్తామని అధికారంలోకి వచ్చిన టీవీకే.. అతి స్వల్ప కాలంలోనే సొంత పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రుల వివాదాస్పద ప్రవర్తన వల్ల తీవ్రమైన ప్రజా వ్యతిరేకతను, ప్రతిపక్షాల దాడిని ఎదుర్కొంటోంది. దీనికితోడు 234 మంది సభ్యులున్న అసెంబ్లీలో మేజిక్ ఫిగర్ 118 కాగా, టీవీకేకు 109 మంది శాసనసభ్యుల బలమే ఉండటం, కాంగ్రెస్, వీసీకే, వామపక్షాల బాహ్య మద్దతుపైనే సర్కారు ఆధారపడి ఉండటంతో.. ప్రభుత్వ మనుగడ ప్రశ్నార్థకంగా మారకుండా ఉండేందుకు పార్టీ పగ్గాలను కఠినతరం చేసేందుకు విజయ్ సిద్ధమయ్యారు.ఇటీవల పార్టీ ప్రజాప్రతినిధులపై వెల్లువెత్తిన వరుస ఆరోపణలు ప్రభుత్వ ప్రతిష్టను తీవ్రంగా దెబ్బతీశాయి. కళ్లకురిచ్చి మహిళా జిల్లా కలెక్టర్‌కు అసభ్యకర వాట్సాప్ సందేశాలు పంపారన్న అభియోగంపై ఎమ్మెల్యే అరుల్ విఘ్నేశ్ సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలపాలయ్యారు. మరోవైపు తాగునీటి ఎద్దడిపై ప్రశ్నించిన ఒక వృద్ధుడిపై అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, తురైయూర్ ఎమ్మెల్యే రవిశంకర్ చేయి చేసుకున్న వీడియో రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. బాధితుడిని పోలీసులతో బెదిరించి బలవంతపు ప్రకటన చేయించారన్న ఆరోపణలు వివాదాన్ని మరింత రాజేశాయి. వీటికి తోడు ఐపీఎల్ మ్యాచ్ చూస్తూ ఒక అనుమానాస్పద పదార్థాన్ని నలిపిన పాత వీడియో కారణంగా మంత్రి శరత్ కుమార్ డ్రగ్స్ ఆరోపణలు ఎదుర్కోవడం, తాంబరం మున్సిపాలిటీ ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలు రావడం, తూత్తుకుడి ఎమ్మెల్యేపై లైంగిక దాడి ప్రోత్సాహం వంటి ఫిర్యాదులు రావడంతో ప్రభుత్వం తీవ్ర ఆత్మరక్షణలో పడింది.ఈ పరిణామాలపై డీఎంకే, ఏఐఏడీఎంకే వంటి ప్రధాన ప్రతిపక్షాలు ఉమ్మడిగా విరుచుకుపడుతున్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఐసీయూలో పడ్డాయని, పాలన కోమాలోకి వెళ్లిపోయిందని డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాలనా అనుభవం లేకపోవడం, కేడర్‌పై నియంత్రణ లోపించడం వల్లే ఇలాంటి బరితెగింపులు జరుగుతున్నాయని విపక్షాలు విమర్శిస్తుండగా.. టీవీకే మాత్రం విపక్షాలే తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఆపరేషన్ ఆకర్ష్ కుట్రలు పన్నుతున్నాయని ప్రత్యారోపణలు చేస్తోంది. ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు కావడంతో ప్రతిపక్షాలు సాంకేతికంగా మరోసారి అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించే అవకాశం ఉండటం, త్వరలోనే జరగనున్న 5 అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలతో పార్టీ ఎమ్మెల్యేలు ఎవరూ ప్రలోభాలకు గురికాకుండా తమ గూటిని కాపాడుకోవడం విజయ్‌కు అత్యంత క్లిష్టమైన పరీక్షగా మారిందిసొంత పార్టీ కార్యాలయంలో కాకుండా ఒక ప్రైవేట్ రిసార్ట్‌లో ఈ అంతర్గత భేటీని నిర్వహించేందుకు సన్నాహాలు చేయడం వెనుక ఎమ్మెల్యేలను కాపాడుకునే ఎత్తుగడ స్పష్టంగా కనిపిస్తోంది. ఎమ్మెల్యేలు, మంత్రుల తీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న విజయ్.. క్రమశిక్షణారాహిత్యాన్ని సహించేది లేదని హెచ్చరించడంతో పాటు అంతర్గత విచారణల ఆధారంగా కొందరి శాఖలను మార్చడం, ఉద్వాసన పలికేలా కేబినెట్ పునర్వ్యవస్థీకరణకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరోవైపు రానున్న ఐదు ఉప ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసి సంపూర్ణ మెజారిటీకి చేరువకావాలన్న వ్యూహాన్ని కూడా ఈ సమావేశంలో ఖరారు చేయనున్నారు. ఏది ఏమైనప్పటికీ, సినిమాల నుంచి సరికొత్త రాజకీయ ఆశలతో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన విజయ్‌కు.. సొంత ఎమ్మెల్యేల అదుపులేని వైఖరి, సంకీర్ణ సర్కారు సంక్షోభం ఆరు నెలల్లోనే అతిపెద్ద రాజకీయ అగ్నిపరీక్షగా నిలిచాయి.

ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ హైకమాండ్ సీక్రెట్ సర్వే



న్యూఢిల్లీ, : 2023 డిసెంబర్‌లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 2026 డిసెంబర్ నాటికి ప్రజా పాలనకు మూడేళ్లు పూర్తి అవుతుంది. దీంతో ప్రభుత్వ పనితీరు, ప్రజాప్రతినిధుల వ్యవహారశైలి, పార్టీ క్షేత్రస్థాయి పరిస్థితులపై కాంగ్రెస్ నాయకత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పథకాల అమలుతోపాటు ప్రజల్లో పార్టీకి ఉన్న ఆదరణ, స్థానికంగా ఎదురవుతున్న సమస్యలు, ఎమ్మెల్యేల పనితీరు వంటి అంశాలను అంచనా వేయడంలో భాగంగా సర్వే చేయనున్నట్లు తెలుస్తోంది. ”కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులు, ప్రజాప్రతినిధుల పనితీరు ఎలా ఉంది? కాంగ్రెస్? పాలనపై ప్రజాభిప్రాయం ఎలా ఉంది? పరిష్కారం కాని సమస్యలు ఏమైనా ఉన్నాయా? ఒకవేళ ఉంటే వాటిని ఎందుకు పరిష్కారం చేయలేకపోతున్నారు” అనే తదితర అంశాలపైన వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సర్వేకు సంబంధించిన వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతున్నట్లు పార్టీకి చెందిన ఓ నాయకుడు తెలిపారు.క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ నిర్వహిస్తున్న సర్వేలో ఎమ్మెల్యేల పనితీరుపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో విజయం తర్వాత ఎమ్మెల్యేలు ప్రజలకు ఎంతవరకు అందుబాటులో ఉంటున్నారు? నియోజకవర్గాల్లో సమస్యల పరిష్కారానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారు? అభివృద్ధి పనుల పురోగతి ఎలా ఉంది? అనే అంశాలపై ప్రజల అభిప్రాయాన్ని తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. హామీల అమలు, ప్రజలకు అందుబాటులో ఉండే తీరు, అధికారులతో సమన్వయం, స్థానిక సమస్యలపై స్పందన ఆధారంగా ఎమ్మెల్యేల పనితీరును అంచనా వేయనున్నట్లు తెలుస్తోంది. ”ప్రజల్లో ఎన్నికలకు ముందు ఆయా నాయకులపై ఉన్న ఆదరణకు, ఇప్పుడు ఉన్న అభిప్రాయానికి మధ్య తేడా ఎంత? ఏ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలపై అసంతృప్తి ఉంది? ఎక్కడ సంతృప్తి ఉంది?” అనే అంశాలపై దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. “ప్రజలకు ఎమ్మెల్యేలు సమయం కేటాయిస్తున్నారా? అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తున్నారా?” అనే అంశాల్లో వారి పనితీరును అంచనా వేయడంలో ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు సమాచారం.కాంగ్రెస్‌లో అంతర్గత సమన్వయం కూడా మరో కీలక అంశంగా కనిపిస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరు ప్రజాప్రతినిధుల వ్యవహారశైలిలో మార్పులు వచ్చాయనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో ఉన్నాయి? సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తోందా? లేక బయట పార్టీల నుంచి వచ్చిన నేతలకు ప్రాధాన్యం ఇస్తున్నారా? అనే అంశాలపై సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ అభ్యర్థుల విజయం కోసం పనిచేసిన స్థానిక నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యేలు ఎలా వ్యవహరిస్తున్నారు? స్థానిక నాయకుల మధ్య సమన్వయం ఉందా? ఎక్కడైనా వర్గ విభేదాలు పార్టీ బలోపేతానికి అడ్డంకిగా మారుతున్నాయా? అనే అంశాలను పరిశీలించే అవకాశం ఉంది.రాష్ట్రంలోని నియోజకవర్గాల వారీగా క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, నవంబర్ నెలాఖరుకు సమగ్ర నివేదిక సిద్ధం చేయాలనే లక్ష్యంతో సునీల్ కనుగోలు బృందం పనిచేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ గడువుపై అధికారికంగా స్పష్టత లేదు. డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకోనున్నందున ఈ నివేదికకు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

పండగపూట విషాదం.. విశాఖలో రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

పీఎం పాలెం (విశాఖపట్టణం): నాగుల చవితి సందర్భంగా పుట్ట వద్ద పూజలు చేసేందుకు వెళ్తూ అక్కాచెల్లెళ్లు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ఒకరు మృతిచెందగా.. మరొకరికి గాయాలయ్యాయి. నగరంలోని లా కాలేజీ కూడలి వద్ద జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. పీఎం పాలెం చివరి బస్టాప్ సమీపంలో నివాసముంటున్న కోరిమిల్లి వేణుగోపాలరావు కుమార్తె అమృత (21) ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్య విభాగంలో ఎంబీఏ చదువుతోంది. నాగుల చవితి సందర్భంగా శుక్రవారం ఉదయం తన సోదరి హర్షిణితో పాటు ద్విచక్ర వాహనంపై అనకాపల్లి జిల్లా చోడవరం వెళ్లేందుకు బయలుదేరింది. మార్గంమధ్యలో జాతీయ రహదారిపై లా కాలేజీ కూడలి వద్దకు రాగానే వాహనం అదుపుతప్పి పక్కనే ఉన్న ఇనుప గ్రిల్స్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అమృతకు తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతి చెందగా.. హర్షిణికి స్వల్పగాయాలు అయ్యాయి. ఆమెను స్థానికులు 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న తండ్రి వేణుగోపాలరావు ఘటనా స్థలానికి చేరుకుని విగతజీవిగా పడి ఉన్న కుమార్తెను చూసి కన్నీరుమున్నీరయ్యారు.

న్యూఢిల్లీలో ఆర్టిఫిషియల్ రెయిన్

న్యూఢిల్లీ, : దేశ రాజధాని దిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు ఐఐటీ కాన్పూర్? కీలక నిర్ణయం తీసుకుంది. దిల్లీలో మరోసారి కృత్రిమ వర్షం (క్లౌడ్ సీడింగ్) సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడించింది. ప్రస్తుత వాతావరణంలో మేఘాలు ఏర్పడటానికి, వర్షం కురవడానికి సరిపడా తేమ ఉందో లేదో అంచనా వేసేందుకు ఈ పరిశీలన జరుగుతోందని ఐఐటీ వర్గాలు తెలిపాయి. అనుకూలమైన తేమ పరిస్థితులను సంస్థ నిర్ధరించుకున్న తర్వాతే ఈ ఆపరేషన్‌పై తుది నిర్ణయం తీసుకుంటారని చెప్పాయి. ఈ ఆపరేషన్ కోసం విమానం సిద్ధంగా ఉందని, అనుమతులు రాగానే ఇది దిల్లీ నుంచే టేకాఫ్ అవుతుందని అధికారులు వెల్లడించారు.దీపావళి వేడుకల అనంతరం దిల్లీలో వాయు కాలుష్యం తీవ్రస్థాయికి చేరుకుంది. ఉష్ణోగ్రతలు పడిపోవడం, దట్టమైన పొగమంచు కమ్మేయడంతో కాలుష్య తీవ్రత మరింత పెరిగింది. రాష్ట్రవ్యాప్తంగా వాటర్ స్ప్రింక్లర్లను ఉపయోగించి, సూక్ష్మ కణాల ప్రభావాన్ని తగ్గించడానికి దిల్లీ ప్రభుత్వం కాలుష్య నియంత్రణ చర్యలు తీసుకుంటోంది. బుధవారం ఉదయం 7 గంటలకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (రికార్డు చేసిన గణాంకాల ప్రకారం దిల్లీలో సగటు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 299 పూర్? కేటగిరీగా నమోదైంది.సగటు మెరుగ్గా కనిపిస్తున్నప్పటికీ, దిల్లీలోని పలు కీలక ప్రాంతాల్లో గాలి నాణ్యత ‘అత్యంత అధ్వాన్నం’ కేటగిరీలోనే కొనసాగుతోంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం, ఛావ్లాలో అత్యధికంగా 396 ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నమోదైంది. ఆ తర్వాతి స్థానాల్లో చాందినీ చౌక్ (379), (375), దిల్లీ (375), నార్త్ క్యాంపస్ (374), (367), బురారీ క్రాసింగ్ (362), పూసా (359), నరేలా (352), జాఫర్‌పూర్ (351), ద్వారక (350), మథుర రోడ్ (348), పంజాబీ బాగ్ (341), (339), అయా నగర్ (337), తల్కటోరా గార్డెన్ (331), వివేక్ విహార్ (326), సిరిఫోర్ట్ (321), వజీర్‌పూర్ (321), జహంగీర్‌పురి (320), బురారీ (315), బదర్‌పూర్ (312), ముండ్కా (305), ఆనంద్ విహార్ (304), బావానా (304) ఆర్.కె. పురం (300) ఉన్నాయి.రాజధానిలోని మరికొన్ని ప్రాంతాల్లో గాలి నాణ్యత ‘పేలవమైన’ విభాగంలోనే కొనసాగింది. రోహిణిలో 298, అశోక్ విహార్‌లో 298, ద్వారక-సెక్టార్ 8లో 295, జరోడా కలాన్‌లో 289, ఇగ్నో మైదాన్ గర్హిలో 287, ఎఐఎ విమానాశ్రయం (ం3) వద్ద 282, అలీపూర్‌లో 279, ఉత్తమ్ నగర్‌లో 259 నమోదయ్యాయి. ఈ విభాగంలో లోధి రోడ్ వద్ద అత్యల్పంగా 203 నమోదైంది.ముందుగా శాస్త్రవేత్తలు కృత్రిమ వర్షానికి అనువైన మేఘాలను గుర్తిస్తారు. అందులో సరిపడా తేమ ఉంటుంది. కానీ, వర్షాలు కురిసేందుకు అనువైన పరిస్థితులు ఉండవు. అలాంటి సందర్భంలోనే సిల్వర్ అయోడైడ్, పొటాషియం అయోడైడ్ లాంటి రసాయన ఉత్ప్రేరకాలను మేఘాలపై చల్లి క్లౌడ్ సీడింగ్ ప్రక్రియను చేపడతారు. ఇవి మేఘాల్లోని తేమను కరిగించి, వర్షపు బిందువుల రూపంలో కింద పడేందుకు సహకరిస్తాయి. ఇందుకు కొన్ని సార్లు పొడి మంచును కూడా వినియోగిస్తారు. దీనివల్ల మేఘాలు చల్లబడి వర్షం కురిసేందుకు వీలుంటుంది.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి.. మరో నలుగురికి తీవ్ర గాయాలు

నక్కపల్లి: అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం మండలం గుర్రాజుపేట వద్ద ఓ కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్నఇద్దరు యువకులు దుర్మరణం చెందగా.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను 108 లో నక్కపల్లిలోని ఓ ఆసుపత్రికి తరలించారు. మృతులను గుర్రాజుపేట గ్రామానికి చెందిన కురందాసు శ్రీను, కొర్ని శ్రీనుగా గుర్తించారు. వీరంతా ఎస్.రాయవరం మండలంలోని రేవుపోలవరం గ్రామానికి కారులో వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

హైదరాబాద్ సీపీగా ఇక సెలవు.. వీసీ సజ్జనార్ భావోద్వేగ సందేశం



- ఫైర్ సర్వీసెస్ డీజీగా బదిలీ అయిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్
- సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ సజ్జనార్ భావోద్వేగ వీడ్కోలు సందేశం
- చారిత్రక నగరానికి సీపీగా పనిచేయడం మరచిపోలేనంటూ ట్వీట్

హైదరాబాద్ : తెలంగాణలో నిన్న భారీ సంఖ్యలో సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్‌గా మహేశ్ భగవత్‌ను నియమించారు. ఇప్పటివరకు హైదరాబాద్ సీపీగా పనిచేసిన వీసీ సజ్జనార్‌ను ప్రభుత్వం బదిలీ చేస్తూ.. విపత్తు నిర్వహణ, అగ్నిమాపక సేవల విభాగం డీజీగా నియమించింది. దీంతో పాటు ఆయనకు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) డీజీగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించింది. బదిలీ నేపథ్యంలో సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా భావోద్వేగ వీడ్కోలు సందేశాన్ని పంచుకున్నారు. “గడచిన ఏడాది కాలం నా జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని ఒక అపురూపమైన ప్రయాణం. చారిత్రక హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సేవ చేసే అవకాశాన్ని కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి నా హృదయపూర్వక ధన్యవాదాలు” అని సజ్జనార్ పేర్కొన్నారు. అలాగే, హైదరాబాద్ నూతన సీపీగా బాధ్యతలు స్వీకరించబోతున్న మహేశ్ భగవత్‌కు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. “ఈ ఏడాది కాలంలో నగర ప్రజలు నాపై, మా పోలీస్ వ్యవస్థపై చూపిన ప్రేమాభిమానాలు వెలకట్టలేనివి. మేము చేపట్టిన ప్రతి సంస్కరణనూ తమ సొంత కార్యక్రమంగా భావించి ఎంతగానో ఆదరించిన ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను. మత సామరస్యానికి ప్రతీక మన హైదరాబాద్. ప్రజలంతా కలిసిమెలిసి, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి పండుగనూ ఘనంగా జరుపుకున్న తీరు నా మనసును ఎంతగానో కదిలించింది. ప్రజల క్షేమమే పరమావధిగా మేము అనేక అడుగులు వేశాం. ముఖ్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఆహార కల్తీపై ‘హెచ్-ఫాస్ట్’ ద్వారా ఉక్కుపాదం మోపాం.

భారీ ఎత్తున కల్తీ ఆహారాన్ని సీజ్ చేసి, నిందితులను కటకటాల వెనక్కి నెట్టే ప్రయత్నంలో మాకు అండగా నిలిచిన ఫుడ్ సేఫ్టీ అధికారులకు కృతజ్ఞతలు. మరోవైపు, సైబర్ నేరాల కట్టడి కేవలం పోలీసుల వల్లే కాదని గుర్తించి... ప్రజల్లో చైతన్యం తెస్తూనే బ్యాంకులు, వంటి విభాగాలను సమన్వయం చేస్తూ దేశవ్యాప్తంగా ‘ఆపరేషన్ ఆక్టోపస్’కు శ్రీకారం చుట్టాం.


దీనిపై కేంద్ర ప్రభుత్వం, కేంద్ర హోం సెక్రటరీ గారు ప్రత్యేకంగా స్పందించి... మన హైదరాబాద్ సిటీ పోలీస్ ఇచ్చిన సలహాలను స్వీకరించి ప్రశంసించడం మనందరికీ దక్కిన గౌరవం. అలాగే బాధితులకు సత్వర న్యాయం చేకూరేలా కేసుల దర్యాప్తు కోసం ‘ఇన్వెస్టిగేషన్ మానిటరింగ్ సెల్’ను ప్రారంభించి విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాం. భావితరాల బిడ్డల్లో పోలీసుల పట్ల భయం పోయి, సమాజం పట్ల ఒక ఉన్నతమైన స్ఫూర్తి కలగాలని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో చేపట్టిన ‘డే విత్ సీపీ’ కార్యక్రమం నాకు ఎంతో ఆత్మసంతృప్తిని మిగిల్చింది. ఇక నగరవాసులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కేబీఆర్ పార్క్ చుట్టూ పన్‌వేను జీహెచ్ఎంసీ కమిషనర్, ఇతర అధికారుల సహకారంతో విజయవంతంగా అమలు చేసి ట్రాఫిక్ సమస్యలకు ఉపశమనం కలిగించాం. మన ఇంట్లోని ఆడబిడ్డల రక్షణను బాధ్యతగా భావించి మహిళల భద్రత కోసం ‘స్పందన’ వాహనాలను అందుబాటులోకి తెచ్చాం. ఈ విజయాలన్నింటి వెనుక పోలీస్ కుటుంబం పడిన కష్టం దాగుంది. ఉత్తమ పనితీరు కనబరిచిన సిబ్బందిని గుర్తించే ‘ఎక్స్‌ట్రా మైల్’, వారి ఆరోగ్య రక్షణ కోసం ‘గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్’ వంటి కార్యక్రమాలు వారి త్యాగాలకు మేమిచ్చిన చిరు కానుకలు. శాంతిభద్రతలు, ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, సీపీ ఆఫీస్, అడ్మిన్ విభాగాలు సహా... పండుగైనా, పబ్బమైనా తమ సొంత కుటుంబాలను పక్కనపెట్టి రోడ్లపై నిలబడి అహర్నిశలు శ్రమించిన హోంగార్డుల నుంచి అడిషన ల్ సీపీల వరకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మాకు నిరంతరం మార్గదర్శనం చేసిన డీజీపీ గారికి, ఇతర ఉన్నతాధికారులకు, ప్రతి క్షణం వెన్నంటి నిలిచిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు. రాత్రింబవళ్లు చెమటోడ్చే నా పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాలు ఎల్లప్పుడూ క్షేమంగా, ఆనందంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నాను. హైదరాబాద్ ప్రజలందరూ సదా సురక్షితంగా, సంతోషంగా, భద్రంగా ఉండాలని ఆకాంక్షిస్తూ.. గుండెనిండా మధుర జ్ఞాపకాలతో.. హైదరాబాద్ సీపీగా ఇక సెలవు తీసుకుంటున్నాను” అంటూ ఆయన భావోద్వేగంగా స్పందించారు.

ఘనంగా సాయి ఎక్సలెంట్ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు



జూలూరుపాడు/చండ్రుగొండ : సాయి ఎక్సలెంట్‌స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థుల కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు మరియు వినోద కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ, భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పిల్లలంటే ఎంతో ఇష్టమని, ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదువుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. పిల్లల సర్వతోముఖ అభివృద్ధికి పాఠశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జక్కుల శివకుమారి ।నాగలక్ష్మి, నబీనా, ప్రశాంతి, సత్యవతి, కళ్యాణి, అరుణ, భార్గవి, స్వాతి, అనిత, రిచిత, కృష్ణ వేణి, జమున, మమత, రజిత, హరిత,ణ.రిచిత విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిసెంబర్ నుంచి కాళేశ్వరం పనులు



కరీంనగర్,: కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల పునరుద్ధరణపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నిపుణుల సూచనలు, కేంద్ర ప్రభుత్వ సంస్థల మార్గదర్శకాల మేరకే పునరుద్ధరణ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. బ్యారేజీల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని తేల్చిచెప్పారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.మూడు బ్యారేజీల పునరుద్ధరణకు మొత్తం రూ.4,193 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ నెలాఖరులోగా తుది అనుమతులు పొందాలని, డిసెంబర్‌లోగా పునరుద్ధరణ పనులు ప్రారంభమయ్యేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. నిర్మాణంలో జరిగిన లోపాల మరమ్మతుల ఖర్చును సంబంధిత నిర్మాణ సంస్థలే భరించేలా ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. అదనపు పనులకు అయ్యే వ్యయాన్ని ప్రభుత్వం భరించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని పేర్కొన్నారు.మేడిగడ్డ బ్యారేజీలో నీళ్లు ఉన్నప్పటికీ ప్రభుత్వం వాటిని లిఫ్ట్ చేయడం లేదంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు సూచించారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోయడం సాంకేతికంగా సాధ్యం కాదని అధికారులు వివరించారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించాలంటే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు మూసివేయాల్సి ఉంటుందని తెలిపారు. అయితే గేట్లు మూసివేయవద్దని గతంలోనే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ హెచ్చరించిన విషయాన్ని గుర్తుచేశారు.దేవాదుల, సీతారామ ఎత్తిపోతల పథకాల ద్వారా దిగువ గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగిస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. గత మూడేళ్లలో దేవాదుల ప్రాజెక్టు ద్వారా సగటున 18.13 టీఎంసీల నీటిని ఎత్తిపోశారు. గత ప్రభుత్వ హయాంలో ఈ సగటు 9.57 టీఎంసీలుగా ఉండేదని, ప్రస్తుతం 89 శాతం అధికంగా నీటిని వినియోగిస్తున్నట్లు వివరించారు. అక్టోబర్ నాటికి దేవాదుల ద్వారా 16.71 టీఎంసీలు, సీతారామ ప్రాజెక్టు ద్వారా 8.10 టీఎంసీల నీటిని ఎత్తిపోశారు. ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా మొత్తం 24.81 టీఎంసీల గోదావరి జలాలను వినియోగించి ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఆయకట్టుకు సాగు, తాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు.ప్రాణహిత ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి ఉంటే ప్రస్తుత కరువు పరిస్థితుల్లో ఇబ్బందులు తలెత్తేవి కావని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రాణహిత జలాలను తక్కువ ఖర్చుతో ఎల్లంపల్లికి తరలించే అవకాశం ఉండేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాల కారణంగానే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని సీఎం వ్యాఖ్యానించారు.మొత్తంగా కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ, భద్రత, గోదావరి జలాల వినియోగంపై ప్రభుత్వం కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది. డిసెంబర్‌లో పనులు ప్రారంభించేలా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

సోమారం పాఠశాల అభివృద్ధికి.. రూ.27.10 లక్షల నాబార్డ్ నిధులు

ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



తాడ్వాయి:మండలంలోని సోమారం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలఅభివృద్ధికి నాబార్డ్ నిధుల ద్వారా రూ.27 లక్షల 10 వేల నిధులు మంజూరు కావడంతో గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం, విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు మంజూరు చేయించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం పాఠశాల ఆవరణలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమన్నారు. పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాల నిర్మాణమే కాకుండా భావితరాల భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాసంస్థల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం కూడా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏఎంసీ చైర్మన్లు, సర్పంచులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. సోమారం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు గ్రామ ప్రజలు, నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

తీన్మార్ మల్లన్న వాహనాన్ని ఢీకొట్టిన లారీ..

నలుగురికి గాయాలు, దంపతుల పరిస్థితి విషమం



యాదాద్రి భువనగిరి జిల్లా : యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం అనాజిపురం గ్రామం వద్ద తీన్మార్ మల్లన్న పాదయాత్రలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మోత్కూరు నుంచి అనాజిపురం మీదుగా తిరుమలగిరి వైపు పాదయాత్ర సాగుతున్న క్రమంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన (టీఎస్ 30 టి 7596) చౌటుప్పల్ మండలం జై కేసారానికి చెందిన లారీ మల్లన్న కాన్వాయ్‌లోని ఫార్చునర్ కారు (టీఎస్ 30 ఎల్ 444)ను బలంగా ఢీకొట్టింది. దీంతో ఆ కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న మరో కారును ఢీకొట్టడంతో రెండు వాహనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో (టీఎస్ 04 8919) నంబర్ గల కారులో ప్రయాణిస్తున్న నలుగురికి గాయాలయ్యాయి. వారిలో తిరుమలగిరికి చెందిన మేడబోయిన శ్రీనాథ్, ఆయన భార్య చందనతో పాటు రెండేళ్ల కుమారుడికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే 108 అంబులెన్స్‌లో నార్కట్‌పల్లి కామినేని హాస్పిటల్ కు తరలించారు. కారు డ్రైవర్ సురేష్‌కు కూడా గాయాలు కావడంతో మరో వాహనంలో దవాఖానకు తరలించారు. అలాగే తీన్మార్ మల్లన్నకు చెందిన ఫార్చునర్ కారులో ఉన్న మరో ఇద్దరు కూడా గాయపడినట్లు తెలిసింది.లారీ ఢీకొట్టిన తీవ్రతకు మల్లన్నకు చెందిన ఫార్చునర్ కారు పూర్తిగా ధ్వంసమైంది. అయితే ప్రమాదం జరిగిన సమయంలో తీన్మార్ మల్లన్న కారులో కాకుండా కాలినడకన పాదయాత్రలో ముందుకు సాగుతుండటంతో తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. కాగా, ఈ ప్రమాదంలో గాయపడిన భార్యాభర్తల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై వివరాలు సేకరిస్తున్నారు.

కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూములు అమ్మితుంటే చూస్తూ ఊరుకోం

- కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూముల వేలానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ధర్నా
- 3.15 ఎకరాల స్థలం వేలాన్ని నిరసిస్తూ స్థానికులతో కలిసి ఆందోళన
- ధర్నాలో పాల్గొన్న హరీశ్ రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- నిరసనకు మద్దతు ప్రకటించిన వామపక్ష పార్టీలు



హైదరాబాద్: హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ట్రక్ పార్క్ భూములను వేలం వేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించాయి. మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత హరీశ్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ నిరసనకు సీపీఐ, సీపీఎం పార్టీలు కూడా మద్దతు ప్రకటించాయి.కూకట్‌పల్లిలో ప్రజావసరాల కోసం కేటాయించిన 3.15 ఎకరాల ట్రక్ పార్క్ స్థలాన్ని ఈ నెల 27న ప్రభుత్వం వేలం వేసేందుకు సన్నాహాలు చేస్తుండటంతో ఈ నిరసన మొదలైంది. ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందలతో కలిసి హరీశ్ రావు ట్రక్ పార్క్ స్థలాన్ని పరిశీలించి, స్థానిక ప్రజలతో మాట్లాడారు. భూముల వేలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. “ట్రక్ పార్క్ భూములు అమ్మితే ఊరుకోం. భూములు అమ్మడమే ప్రభుత్వ పనా? ఎక్కడ భూమి కనబడినా అమ్ముడేనా? రేవంత్ రెడ్డి పాలన కాకుండా.. రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇంచు భూమి కూడా అమ్మబోమని చెప్పారు. ఇప్పుడు భూములు అమ్మడమే పనిగా పెట్టుకున్నారు. కాప్రా, అమీన్‌పూర్‌లలో కూడా ప్రభుత్వ స్థలాలను విక్రయిస్తున్నారు” అని ఆయన మండిపడ్డారు. గతంలో 2013లోనూ ఇదే భూమిని విక్రయించేందుకు ప్రయత్నించినప్పుడు రాజకీయ పక్షాలన్నీ ఏకమై అడ్డుకున్నాయని నేతలు పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే స్థలాలను వ్యాపార ప్రయోజనాల కోసం అమ్మడం సరికాదని, ప్రభుత్వం వెంటనే ఈ వేలాన్ని విరమించుకోవాలని నేతలు డిమాండ్ చేశారు.



కారేపల్లిలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభం

- సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం
- లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు
- ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



కారేపల్లి, నవంబర్ 13 : కారేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత కారేపల్లి జిన్నింగ్ మిల్లులో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు మద్దతు ధరతో పత్తి కొనుగోలు చేసే విధంగా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్లకు సంబంధించిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే ఐటీడీఏ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు,నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులను అందజేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డీఎల్పీఓ రాంబాబు, తాసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో బానోత్ పద్మ, ఐసీడీఎస్ సీడీపీఓ కే.ఉమా, ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల మంజుల, బానోతు రామ్మూర్తి, తోటకూరి రాంబాబు, విష్ణువర్ధన్ రెడ్డి, బానోతు దేవలా నాయక్, అడ్డగోడ ఐలయ్య, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.